www.prajavinikidi.com
RNI.No :TELTEL/2023/85745

విలేకరులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు
జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను
ఆసక్తి గలవారు సంప్రదించండి
8978701613,7013016545

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం    తెలుగు దినపత్రిక

సంపుటి - 3   సంచిక -315   శుక్రవారం 20 ఫిబ్రవరి 2026 ఎడిటర్ : మారేపల్లి అశోక్   పేజీలు -8 వెల - 3/-   01

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts



మన ఆలోచనలకు అందనంతగా ఏఐ

భారత్‌లో ఏఐ పురోభివృద్ధి చరిత్రగా నిలుస్తుంది

ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు లో ప్రధాని మోడీ



# మానవ అభివృద్ధిలో ఎఐ కీలకం

న్యూఢిల్లీ//ఫిబ్రవరి 19 ప్రజావినికిడి

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సామర్థ్యం మన ఆలోచనలకు అందనంత దూరంలో ఉందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. ఏఐ వినియోగం చట్టబద్ధంగా, పునఃసమీక్షించేలా ఉండాలని చెప్పారు. దేశ రాజధాని ఢిల్లీలో జరుగుతున్న 'ఇండియా ఏఐ ఇంపాక్ట్ సదస్సు' లో గురువారం ప్రధాని ప్రసంగించారు. మానవ అభివృద్ధిలో ఏఐ కీలక భూమిక పోషిస్తోందని ప్రధాని తెలిపారు.

మిగతా 2లో..

AI IMPACT SUMMIT
भारत 2026 INDIA

# పాలన భేష్

## : రేవంత్ రెడ్డి సహా తెలంగాణ నేతలకు ఖర్గే, రాహుల్ గాంధీ ప్రశంసలు

ఢిల్లీలోని ఖర్గే నివాసంలో సమావేశమైన తెలంగాణ కాంగ్రెస్ నాయకులు


భవిష్యత్తు కార్యాచరణపై చర్చించినట్లు తెలిపిన మల్లికార్జున ఖర్గే

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఉద్ఘాటన



న్యూఢిలీ//ఫిబ్రవరి 19 ప్రజావినికిడి

సమానత్వంతో కూడిన తెలంగాణ నిర్మాణం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, 'ప్రజల తెలంగాణ' లక్ష్యాన్ని సాధించే దిశగా కార్యాచరణను రూపొందించినట్లు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, ప్రతి పౌరుడికి న్యాయం అందించడం తమ ప్రధాన సంకల్పమని ఆయన వెల్లడించారు 2లో...



## విశాఖలో వేడుకగా 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్'

భారత దళాలతో పాటు పలు దేశాల నావికాదళాల కవాతు

అబ్బురపరిచిన వైమానిక విన్యాసాలు, కమాండోల ప్రదర్శనలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న గవర్నర్ అబ్దుల్ నజీర్

వివిధ దేశాల సాంస్కృతిక కార్యక్రమాలతో సందడి

విశాఖపట్నం/ఫిబ్రవరి 19 ప్రజావినికిడి

'సిటీ ఆఫ్ డెస్టినీ' విశాఖపట్నం సాగర తీరం గురువారం సాయంత్రం అద్భుత ప్రదర్శనలకు వేదికైంది. ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ మిలన్ 2026 వేడుకల్లో భాగంగా ఆర్కే బీచ్‌లో నిర్వహించిన అంతర్జాతీయ నగర పరేడ్ కన్నుల పండువగా సాగింది. భారత నావికాదళ శక్తి సామర్థ్యాలు, వివిధ దేశాల సాంస్కృతిక వైభవానికి ఈ పరేడ్ దర్పణం పట్టింది.మిగతా 2లో...

## ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు అసహనం..



ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నామని మండిపాటు!

అందరికీ ఉచిత విద్యుత్తును ప్రకటించిన స్టాలిన్ ప్రభుత్వం

రాష్ట్ర ఆర్థిక స్థితిని పట్టించుకోకుండా ఉచిత విద్యుత్ ఎలా ఇస్తారన్న సుప్రీం


దేశ అభివృద్ధి దెబ్బతింటుందని వ్యాఖ్య

## నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్‌ఆర్‌సీ ఉక్కుపాదం...

వాటిపై కఠిన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆదేశం

రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని స్పష్టం చేసిన ఎన్‌హెచ్‌ఆర్‌సీ

ఢిల్లీలో రిజిస్టర్ అయిన ఓ నకిలీ సంస్థపై ప్రత్యేకంగా దృష్టి




### ఆరు గ్యారెంటీలు సహా హామీలపై

# స్పష్టత ఇవ్వాలి

ఇచ్చిన హామీ మేరకు కేటాయింపులు చేపట్టాలి

ఈ బడ్జెట్‌లో కేటాయింపులతో నిజాయితీ చాటాలి

సీఎం రేవంత్‌కు కెటిఆర్ లేఖ

హైదరాబాద్//ఫిబ్రవరి 19 ప్రజావినికిడి

ఆరు గ్యారెంటీల పేర్లు చెప్పి అధికారంలోకి వచ్చి వాటి అమలను పక్కన పెట్టారని, ఇప్పటి వరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లో కేటాయింపులు చేయలేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఆరు గ్యారెంటీలో హామీ ఇచ్చిన మహిళలు, వృద్ధులు, విద్యార్థి, యువత, రైతన్నల కోసం భారీగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. డిక్లరేషన్ల పేరుతో హామీలు ఇచ్చిన మేరకు బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలకు ఈ బడ్జెట్లో నిధులు కేటాయించాలని కేటీఆర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగలేఖ రాశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి దాదాపు సగం కాలం పూర్తవుతున్నా ,ఇప్పటికీ హామీల్లో 95 శాతం పెండింగ్‌లోనే ఉన్నాయని ఆరోపించారు.




## కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

దేవ్‌జీ లక్ష్యంగా కూంబింగ్

ఐదురుగు మావోలు మృతి చెందినట్లు గుర్తింపు



రాయపూర్,//ఫిబ్రవరి 19 ప్రజావినికిడి

ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. భద్రతా బలగాల కాల్పుల్లో ఐదుగురు మావోయిస్టులు మృతిచెందారు. మావోయిస్టు అగ్రనేత,మిగతా 2లో...

## మేలో పార్టీ

ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం

అధికారంలోకి రావడం ఖాయం

తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత



# నకిలీ మానవ హక్కుల సంఘాలపై ఎన్‌హెచ్ఆర్సీ ఉక్కుపాదం...

**న్యూఢిల్లీ //ఫిబ్రవరి 19 ప్రజావినికిడి**
తమ పేరును పోలిన పేర్లతో రిజిస్టర్ అయి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్న నకిలీ సంస్థలు, వ్యక్తులపై జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్‌హెచ్ఆర్సీ) తీవ్రంగా స్పందించింది. ఇలాంటి సంస్థలపై దేశవ్యాప్తంగా కఠిన చర్యలు తీసుకోవాలని అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలను ఆదేశించింది. ఈ మేరకు తీసుకున్న చర్యలపై రెండు వారాల్లోగా నివేదిక సమర్పించాలని గురువారం స్పష్టం చేసింది. ఇటీవల తమ దృష్టికి వచ్చిన ఓ ఘటనను ఎన్‌హెచ్ఆర్సీ ఉదహరించింది. ఢిల్లీ ప్రభుత్వంతో 2022లో 'నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్‌హెచ్ఆర్సీ)' పేరుతో ఓ ఎన్జీవో రిజిస్టర్ అయినట్లు ఫిర్యాదులు అందాయని తెలిపింది. ఆ సంస్థ తమకు నీతి ఆయోగ్, కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, సామాజిక న్యాయ మంత్రిత్వ శాఖల గుర్తింపు ఉందని ప్రచారం చేసుకుంటోందని పేర్కొంది. కర్ణాటకకు చెందిన వెంకటేశ్ అనే వ్యక్తి ఈ సంస్థకు 'స్టేట్ చైర్మన్'గా వ్యవహరిస్తున్నట్లు తేలిందని వెల్లడించింది. ఈ వ్యవహారం తీవ్రతను పరిగణనలోకి తీసుకున్న కమిషన్, దీనిపై సుమోటోగా విచారణ చేపట్టింది. ఇలాంటి మోసపూరిత పేర్లు ప్రజలను గందరగోళానికి గురిచేస్తాయని, ఈ సంస్థలు ఎన్‌హెచ్ఆర్సీలో భాగమని లేదా తమచే గుర్తింపు పొందాయని భ్రమ కల్పిస్తున్నాయని అభిప్రాయపడింది. ఇది ప్రజల్లో కమిషన్ పట్ల నమ్మకాన్ని దెబ్బతీయడమే కాకుండా, నిధుల దుర్వినియోగానికి దారితీసే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేసింది. గతంలో పలుమార్లు హెచ్చరించినా, ఉల్లంఘనలు కొనసాగుతున్నాయని పేర్కొంది. ఈ నేపథ్యంలో, అన్ని రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల చీఫ్ సెక్రటరీలు, డీజీపీలకు నోటీసులు జారీ చేసింది. ఎన్‌హెచ్ఆర్సీ పేరును దుర్వినియోగం చేస్తున్న సంస్థలను గుర్తించి, వాటి రిజిస్ట్రేషన్లను రద్దు చేయడంతో పాటు తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించింది. ప్రత్యేకించి, ఢిల్లీలో రిజిస్టరై కర్ణాటకలో కార్యకలాపాలు సాగిస్తున్న సదరు నకిలీ సంస్థపై తీసుకున్న చర్యలపై రెండు వారాల్లో నివేదిక ఇవ్వాలని ఢిల్లీ, కర్ణాటక రాష్ట్రాల ఉన్నతాధికారులను ఆదేశించింది.

# ఆరు గ్యారెంటీలు సహా హామీలపై స్పష్టత ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)
ఈ సారైన బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని లేనిపక్షంలో తెలంగాణ సమాజం ఇంకా ఓపికపట్టే ప్రసక్తే లేదని గుర్తుచేశారు. ఆయా వర్గాలకు రెండు సంవత్సరాలుగా ఎగ్గొట్టిన హామీలను, కాంగ్రెస్ ఇస్తామని చెప్పిన నిధుల బకాయిలకు ఈ బడ్జెట్లో కేటాయింపులు చేయాలని డిమాండ్ చేశారు. ఆరు గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం దాని నిలబెట్టుకోవాలన్నారు. ఈసారి కూడా హామీల అమలకు నిధులు కేటాయించకుంటే ప్రజల తరఫున ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకొస్తామని , మోసకారి కాంగ్రెస్‌ను ప్రజలపక్షాన నిలదీస్తామని హెచ్చరించారు. త్వరలోనే రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెడుతున్న ఈ తరుణంలో 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా మీరిచ్చిన హామీల గురించి తెలంగాణ ప్రజల పక్షాన గుర్తుచేసేందుకే ఈ లేఖ రాస్తున్నానని వెల్లడించారు. తెలంగాణ ప్రజలకు ఆరు గ్యారెంటీలు, 420 హామీల పేరిట మభ్యపెట్టి రెండేళ్లు గడిచినా ఇప్పటికీ అమలుకు నోచుకోని నేపథ్యంలో, కనీసం ఈ సారి బ్జడెట్ లోనైనా అవసరమైన నిధులు కేటాయించాలని కోరుతూ నాలుగు కోట్ల ప్రజల పక్షాన మిమ్మల్ని కోరుతున్నానని అన్నారు. వృద్ధులు, వితంతువులకు అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం పెన్షన్‌ను నాలుగు వేలకు పెంచడానికి ఎన్ని నిధులు కావాలో లెక్కగట్టి ప్రతి పైసాను ఈ సారి బడ్జెట్‌లో కేటాయించాల్సిన బాధ్యత మీపై ఉంది. అలాగే రాష్ట్ర జనాభాలో సగభాగంగా ఉన్న ప్రతి ఒక్క మహిళకు మహాలక్ష్మి కింద నెలకు రూ. 2500లు అందజేస్తామని హామీ ఇచ్చి 25 నెలలు గడిచినా ఇప్పటికీ ఒక్క లబ్దిదారుకు ఒక్క పైసా దక్కలేదు. అందుకే ఈసారి బ్జడెట్ కేటాయింపుల్లో ఈ గ్యారెంటీ అమలుకు అడుగులు పడకపోతే ఆడబిడ్డలు ఊరుకునే ప్రసక్తే లేదనే విషయాన్ని గుర్తుచేస్తున్నాను. అలాగే కేసీఆర్ గారి హయాంలో తెలంగాణను పంజాబ్ నే తలదన్నేలా, దేశానికే ధాన్యాగారంగా తీర్చిదిద్దిన రైతులకు అందిన




రైతుబంధును 15 వేలకు పెంచుతామని మాటిచ్చి మోసం చేసినందుకు ముందు క్షమాపణలు చెప్పి, ఆ మొత్తాన్ని బ్జడెట్ లో కేటాయించాలని అన్నదాతల పక్షాన కోరుతున్నాను. అలాగే ఇప్పటికే మూడుసార్లు పెండింగ్‌లో పెట్టిన రైతుబంధు పాత బకాయిలను కూడా చెల్లించాలన్న రైతుల డిమాండ్‌ను మీ ముందు ఉంచుతున్నాను. అలాగే కౌలు రైతులకు, రైతు కూలీలకు కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం వారి ఖాతాల్లో నిధులు జమ చేయాలని కోరుతున్నాను. కేవలం రైతులు, మహిళలకే కాదు,
నిరుద్యోగులకిచ్చిన ప్రతి హామీ కూడా రెండేళ్ల నుంచి పెండింగ్ లోనే ఉంది. తొలి ఏడాదే రెండులక్షల ఉద్యోగాల భర్తీతోపాటు, జాబ్ క్యాలెండర్, నిరుద్యోగ భృతి వంటి హామీల అమలుకు కూడా బ్జడెట్ లో కేటాయింపులు చేయాలని తెలంగాణ యువతీ యువకుల పక్షాన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాను. అలాగే ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న ఆర్థిక సహాయం అందజేయడానికి 2026-2027 బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలని కోరుతూ బీఆర్ఎస్ పక్షాన కోరుతున్నాను. ప్రజాపాలన పేరిట మరొక్కసారి ప్రజలను మభ్యపెట్టడానికి, నిట్టనిలువునా మోసగించడానికే సన్నాహాలు చేస్తున్నట్లు కనబడుతోంది. అలాగే పనికిరాని అంశాలను తెరపైకి తెచ్చి ప్రతిసారి అటెన్షన్ డైవర్ట్ చేయాలని మీరు చేస్తున్న కుట్రలు తెలంగాణ సమాజానికి అర్థమైపోయాయన్నారు. మొదటి క్యాబినెట్ లోనే 6 గ్యారంటీలకు చట్టబద్ధత తీసుకువస్తామని నాడు పీసీసీ అధ్యక్షుడిగా మీరు హామీ ఇచ్చిన విషయాన్ని మీరు మరిచిపోయినట్టు నటించినా, ప్రజలకు మాత్రం అన్నీ గుర్తున్నాయనే విషయాన్ని స్పష్టంచేస్తున్నాను. నాటి గ్యారంటీ కార్డులే ఇవాళ బాకీ కార్డులై మీ పాపాలను ప్రజాక్షేత్రంలో ప్రశ్నిస్తున్నాయి.. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ కింద ఈ రెండేళ్లలో పెళ్లి చేసుకున్న ఆడిబిడ్డల తల్లులందరికీ తులం బంగారం బాకీ పడ్డారు. యువ వికాసం కింద రూ. 5 లక్షల విద్యా భరోసా కార్డు ఇవ్వనే లేదు. విద్యార్థినులకు స్కూటీలు రానేలేదు. ఫీజు రీయింబర్స్‌మెంట్ కూడా వేల కోట్లు బాకీ పేరుకుపోవడంతో విద్యార్థుల భవిష్యత్తు అంధకారంలో పడే ప్రమాదం పొంచి ఉంది. ఇలా చెప్పుకుంటూ పోతే 42 పేజీల అభయహస్తం మేనిఫెస్టోలోని 420 హామీల్లో 5 శాతం కూడా అమలు చేయకుండా తెలంగాణ ప్రజలను దగా చేసిన ఘనచరిత్ర కాంగ్రెస్ పార్టీకే
దక్కుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేస్తామన్న హామీని మాట మార్చి ఐదేళ్లలో భర్తీ చేస్తామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొనడం నిరుద్యోగ యువత గొంతుకోయడమే . అంతేకాదు నిరుద్యోగులకు ప్రతి నెలా రూ. 4 వేల నిరుద్యోగ భృతి చెల్లిస్తామన్న వాగ్దానాన్ని పూర్తిగా గంగలో కలిపి ఇప్పటివరకు నయా పైసా కూడా చెల్లించకుండా యువతను మోసగించారు. అభయహస్తంలో పొందుపరిచిన గ్యారెంటీలు, 420 హామీల అమలుకు ఎన్ని నిధులు అవసరమో ప్రకటించి బడ్జెట్‌లో ప్రతి పైసాకు లెక్క కట్టాలని తెలంగాణలోని సకల జనుల తరఫున డిమాండ్ చేస్తున్నాను. అని లేఖలో కేటీఆర్ పేర్కొన్నారు.

# మంచి ఫలితాలు సాధించారు

(మొదటి పేజీ తరువాయి)
ఢిల్లీలోని మల్లికార్జున ఖర్గే నివాసంలో తెలంగాణ కాంగ్రెస్‌కు సంబంధించిన కీలక సమీక్ష సమావేశం జరిగింది. పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ కూడా పాల్గొన్నారు. ఈ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తో పాటు పలువురు మంత్రులు శ్రీధర్ బాబు, కోమటి రెడ్డి వెంకట రెడ్డి, దామోదర రాజనర్సింహా, అడ్లూరి లక్ష్మణ్, అజహరుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, కొండా సురేఖ, ఉత్తమ్ కుమార్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ రెండేళ్ల పాలనపై ప్రోగ్రెస్ రిపోర్ట్, పార్టీ ప్రస్తుత పరిస్థితులు, ఇటీవల జరిగిన ఎన్నికల ఫలితాలు, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై సమగ్రంగా చర్చ జరిగింది. సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులను ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అభినందించారు. ముఖ్యంగా తెలంగాణ మున్సిపల్ ,స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన ఘనవిజయం నేపథ్యంలో ఈ సమీక్ష సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణపై కీలక నిర్ణయాలు తీసుకున్నామని, ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశానికి సంబంధించిన వివరాలను మల్లికార్జున ఖర్గే తన అధికారిక ఎక్స్ ఖాతాలో వెల్లడించారు. తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఘనవిజయం సాధించిందని, రాష్ట్ర నాయకులు, మంత్రులతో కలిసి సమగ్ర సమీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల ఆశయాలను నెరవేర్చే దిశగా తదుపరి కార్యాచరణపై చర్చించామని, సామాజిక
సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం అనే లక్ష్యాలతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ప్రతి పౌరుడి ఆకాంక్షలను సాకారం చేస్తూ సమగ్ర తెలంగాణ నిర్మాణానికి కట్టుబడి ఉన్నామని ఆయన స్పష్టం చేశారు. సుమారు 2 గంటలపాటు భేటీ కొనసాగింది. తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించింది. సీఎం, మంత్రులు, నాయకులతో సమగ్ర సమీక్ష నిర్వహించాం. సామాజిక సంక్షేమం, ఆర్థిక సాధికారత, అందరికీ న్యాయం చేయడంతో పాటు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు కట్టుబడి ఉన్నాం. ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నాం అని ఖర్గే పేర్కొన్నారు. ఈ సమావేశంలో మేడారం జాతరను ఘనంగా నిర్వహించినందుకు మంత్రి సీతక్కను కాంగ్రెస్ అగ్రనేతలు అభినందించారు. ఆదివాసీల అతిపెద్ద జాతరగా ప్రసిద్ధి చెందిన మేడారం జాతరపై సుమారు పది నిమిషాల పాటు చర్చ జరిగింది. సమావేశంలో కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ.. మేడారం జాతర చరిత్ర, ప్రాశస్త్యం గురించి మంత్రి సీతక్కను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సమ్మక్క-సారలమ్మల పోరాట గాథను ఖర్గే, రాహుల్ ఆసక్తిగా విన్నారు. సమ్మక్క ? సారలమ్మల చరిత్రను దేశవ్యాప్తంగా చాటేందుకు సినిమా తీయాలని రాహుల్ గాంధీ సూచించారు. పార్టీ సమావేశంలో మంత్రి సీతక్క, రాహుల్ గాంధీ మధ్య సరదా సంభాషణ జరిగింది. మేడారం జాతరకు ఆహ్వానిస్తే తాము తప్పకుండా హాజరయ్యేవారమని రాహుల్ గాంధీ అన్నారు. 'ఆహ్వానిస్తే తాను కూడా తల్లుల దర్శనానికి వచ్చే వాడిని' అని మల్లికార్జున్ ఖర్గే తెలిపారు. అయితే సమయాభావం వల్ల వ్యక్తిగతంగా ఆహ్వానించలేకపోయినట్లు మంత్రి సీతక్క వివరించారు. వచ్చే జాతరకు తప్పకుండా అధికారిక ఆహ్వానం అందిస్తామని సీతక్క అన్నారు. 'ఆహ్వానం అందితే తప్పకుండా వస్తాము' అని రాహుల్ గాంధీ, ఖర్గే హామీ ఇచ్చారు.

# వచ్చే మేలో పార్టీని ప్రకటిస్తా

**ప్రధాన ప్రతిపక్షంగా ఎదుగుతాం**

**అధికారంలోకి రావడం ఖాయం**

**తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత**

**హైదరాబాద్/ఫిబ్రవరి 19 ప్రజావినికిడి**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తన కొత్త రాజకీయ పార్టీ ప్రకటనకు ముహూర్తం ఖరారు చేశారు. మే నెల మొదటి వారంలో మంచి రోజు చూసుకుని పార్టీని అధికారికంగా ప్రకటిస్తామని ఆమె వెల్లడించారు. పార్టీ పేరులో 'తెలంగాణ' అనే పదం తప్పనిసరిగా ఉంటుందని కవిత స్పష్టం చేశారు. ఎన్నికల్లో ఎక్కడి నుంచైనా పోటీ చేయవచ్చని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తన మొదటి ఛాయిస్ సిద్దిపేట అని, రెండో ఛాయిస్ బోధన్ అని పేర్కొన్నారు. భవిష్యత్తులో




తెలంగాణలో బీజేపీ ఉండదని, ప్రధాన ప్రతిపక్షంగా తామే అవుతామని కవిత ధీమా వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల్లో అధికారంలోకి తామే వస్తామని, ప్రజల సమస్యలపై పోరాటం చేస్తామని చెప్పారు. ఎంపీటీసీ, జడ్పీటీసీలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని ప్రకటించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ దారిలోనే వెళ్తోందని, కొత్త తరహా రాజకీయం చేయడం లేదని విమర్శించారు. తన పార్టీ వ్యక్తుల మీద కాకుండా వ్యవస్థల మీద నడవాలన్నారు. ప్రాంతీయ పార్టీలు లీడర్ సెంట్రిక్‌గా ఉంటాయని.. కానీ వ్యవస్థ నిర్మాణం జరగాలని, సైద్ధాంతిక పునాది ఉండాలని అన్నారు. మహిళలను అవమానించవద్దన్నారు కవిత. వైఎస్ షర్మిలా రెడ్డి నేడు ఏపీలో ఒక జాతీయ పార్టీకి అధ్యక్షురాలిగా ఉన్నారని.. కానీ, షర్మిల తెలంగాణలో పార్టీ పెట్టడం ప్రజలకు నచ్చలేదని తెలిపారు. చిరంజీవి పార్టీ పెట్టి మూసివేయలేదా అని ప్రశ్నించారు. 'నా లైన్‌లో నేను వెళు_న్నా.. నా ప్రయత్నం నాది' అని అన్నారు. తెలంగాణ వాదమే తమ పార్టీ మొదటి లైన్ అని తేల్చిచెప్పారు. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కింది స్థాయి నుంచి వచ్చినవారు కేంద్ర మంత్రులు అయ్యారని చెప్పుకొచ్చారు. కొత్త తరానికి తాను పెట్టబోయే పార్టీలో అవకాశాలు ఉంటాయని కవిత పేర్కొన్నారు.

# ఉచిత పథకాలపై సుప్రీంకోర్టు అసహనం..

(మొదటి పేజీ తరువాయి)
రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటిస్తున్న ఉచిత పథకాలు దేశ ఆర్థిక వృద్ధికి ఆటంకమవుతాయని సుప్రీంకోర్టు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. చీఫ్ జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ జోయ్‌మాల్యా బాగ్చి, విపుల్ పంచోలితో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది. ఉచిత ఆహారం, సైకిళ్లు, విద్యుత్తు ఇవ్వడం కన్నా ఉద్యోగాలు, ఉపాధి అవకాశాల సృష్టిపై దృష్టి సారించాలని సూచించింది.
తమిళనాడులోని డీఎంకే ప్రభుత్వ ఉచిత విద్యుత్తు ప్రకటనపై సర్వోన్నత న్యాయస్థానం సీరియస్‌గా స్పందించింది. వినియోగదారుల ఆర్థిక స్థితితో సంబంధం లేకుండా రాష్ట్రంలోని అందరికీ ఉచిత విద్యుత్ అందించేలా తమిళనాడు పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ప్రతిపాదించింది. ఈ నేపథ్యంలో డీఎంకే ప్రభుత్వంపై దాఖలైన పిటిషన్ ను విచారిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పట్టించుకోకుండా ఉచిత విద్యుత్తును ఎలా అందిస్తారని ప్రశ్నించింది.
చాలా రాష్ట్రాల్లో రెవెన్యూ లోటు పెరుగుతోందని... అయినప్పటికే ఉచిత పథకాల పంపిణీ జరుగుతోందని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఇలాంటి ఉచిత పథకాల వల్ల దేశ అభివృద్ధికి విఘాతం కలుగుతుందని వ్యాఖ్యానించింది. సంక్షేమ పథకాల్లో భాగంగా కరెంట్ బిల్లులు చెల్లించలేని వారికి ఉచిత విద్యుత్ అందిస్తామంటే ఒక అర్థం ఉంటుందని... కానీ, మీరు ఆర్థిక స్థాయితో సంబంధం లేకుండా అందరికీ ఉచిత విద్యుత్ ఇస్తామని చెబుతున్నారని అసహనం వ్యక్తం చేసింది. ఆహారం, విద్యుత్ ఇలా అన్నీ ఫ్రీగా ఇస్తూ... మనం ఎలాంటి సంస్కృతిని అభివృద్ధి చేస్తున్నామని ప్రశ్నించింది. ఎన్నికలకు ముందే రాష్ట్రాలు ఇలాంటి ఉచిత పథకాలను ఎందుకు తీసుకొస్తున్నాయని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. ఎన్నికల సమయంలో అన్నీ ఉచితంగా ఇచ్చుకుంటూ పోతే... అభివృద్ధి కార్యక్రమాలకు ఒక్క పైసా కూడా మిగలదని వ్యాఖ్యానించింది. ఈ పిటిషన్ పై కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది.

# మానవ అభివృద్ధిలోఏఐ కీలకం

(మొదటి పేజీ తరువాయి)
మేకిన్ ఇండియా, భారత ఆవిష్కరణ సామర్థ్యాన్ని ఈ సదస్సు చాటుతోందని పేర్కొన్నారు. ప్రపంచంలో ఆరోవంతు జనాభా భారత్‌లోనే ఉందని, కొత్త సాంకేతికతను అందిపుచ్చుకుంటోందని చెప్పారు. కృత్రిమ మేధను ఉపయోగించుకోవడంలో దేశ యువత ఆసక్తి కనబరుస్తోందని తెలిపారు. భారత్‌లో ఏఐ పురోభివృద్ధి ఒక చరిత్రగా నిలుస్తుందన్నారు. కృత్రిమ మేధకు పరివర్తన శక్తి ఉందని ప్రధాని చెప్పారు. దాన్ని దుర్వినియోగం చేస్తే విధ్వంసానికి దారితీస్తుందని, అదే సద్వినియోగం చేసుకుంటే పరిష్కారాలు చూపుతుందని అన్నారు. మనుషులు, సాంకేతికత కలిసి అభివృద్ధి పయనం సాగించే శకంలో మనం ఉన్నామని తెలిపారు. భవిష్యత్తులో ఏఐ ఏం చేయగలదో కాదు.. ప్రస్తుతం కృత్రిమ మేధను ఉపయోగించి మనం ఏం చేయగలమనేదే అసలు ప్రశ్న అని అన్నారు. ప్రజా సంక్షేమం, శ్రేయస్సే ఏఐకి మన బెంచ్‌మార్క్‌లు అని, మానవ కేంద్రీకృత ఏఐ నిర్మాణం మన లక్ష్యం అవ్వాలని ప్రధాని అన్నారు. కృత్రిమ మేధ మనలను శాసించకూడదని, మనమే ఏఐని శాసించాలని మోదీ చెప్పారు. కృత్రిమ మేధ వినియోగంలో 'మానవ్ విజన్' ఉండాలని ప్రధాని మోదీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు. ఈ విజన్ అర్థం, ఫ్రేమ్‌వర్క్ అని ఆయన వివరించారు.

## విశాఖలో వేడుకగా 'ఇంటర్నేషనల్ సిటీ పరేడ్'

(మొదటి పేజీ తరువాయి)
ఈ భారీ పరేడ్‌లో భాగంగా తొలుత భారత నావికాదళ విమానాలు, హెలికాప్టర్లు గగనతలంలో అబ్బురపరిచే విన్యాసాలు చేశాయి. అనంతరం భారత త్రివిధ దళాలు (ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్స్), కోస్ట్ గార్డ్ కంటింజెంట్లు కవాతు నిర్వహించాయి. వీరితో పాటు ఫ్రాన్స్, రష్యా, వియత్నాం, థాయ్‌లాండ్, శ్రీలంక సహా పలు మిత్ర దేశాల నావికాదళ సిబ్బంది, వారి సెరిమోనియల్ బ్యాండ్‌లు ప్రదర్శనలో పాల్గొని ఆకట్టుకున్నాయి.
ఈ వేడుకకు ఆంధ్రప్రదేశ్ గవర్నర్ అబ్దుల్ నజీర్ ముఖ్య అతిథిగా హాజరై గౌరవ వందనం స్వీకరించారు. నేవీ కమాండోలు ప్రదర్శించిన సాహస కృత్యాలు, డ్రోన్, లేజర్ షోలు, చివరిలో బాణసంచా వెలుగులు ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశాయి. వివిధ దేశాల కళాకారులు వారి సంప్రదాయ నృత్యాలతో అలరించారు.
భారత నౌకాదళ శక్తిని ప్రపంచానికి చాటడంతో పాటు, మిత్ర దేశాలతో సముద్ర భద్రతలో సహకారాన్ని, సాంస్కృతిక సంబంధాలను బలోపేతం చేయడమే లక్ష్యంగా ఈ పరేడ్‌ను నిర్వహించారు. ఈ అంతర్జాతీయ వేడుకకు భారీ సంఖ్యలో ప్రజలు తరలిరావడంతో ఆర్కే బీచ్ పరిసరాలు జనసంద్రంగా మారాయి. నిర్వాహకులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు.

# కర్రెగుట్టల్లో భారీ ఎన్‌కౌంటర్

(మొదటి పేజీ తరువాయి)
ఆ పార్టీ కార్యదర్శి దేవ్ జీ లక్ష్యంగా కర్రెగుట్టల అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. కర్రెగుట్టల్లో తలదాచుకున్న మావోయిస్టులు.. ఈ విషయాన్ని గమనించి భద్రతా బలగాలపైకి కాల్పులు జరిపారు. వెంటనే భద్రతా బలగాలు సైతం ఎదురుకాల్పులకు దిగాయి. ఇరువైపులా నుంచీ హోరాహోరీగా కాల్పులు జరిగాయి. కొద్దిసేపటి తర్వాత మావోయిస్టుల వైపు నుంచి కాల్పులు ఆగిపోయాయి. ఆ ప్రాంతంలో ఐదుగురు మావోయిస్టుల మృతదేహాలను భద్రతా బలగాలు గుర్తించాయి. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భద్రతా బలగాలు వెల్లడించాయి. మృతుల్లో అగ్రనేతలు ఉండవచ్చని భద్రతా దళాలు భావిస్తున్నాయి. మధ్యప్రదేశ్ నుంచి కర్రెగుట్టల్లోకి మావోలు ప్రవేశించారంటూ నిఘా వర్గాలకు సమాచారం అందింది. ఈ నేపథ్యంలో నిఘా వర్గాల సమాచారం మేరకు భద్రతా బలగాలు.. ఈ ప్రాంతంలో కూంబింగ్ చేపట్టాయి. మరోవైపు దేశంలో మావోయిస్టులను నిర్మూలించేందుకు కేంద్రం చేపట్టిన ఆపరేషన్ కగార్ గడువు మరికొన్ని రోజుల్లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ లక్ష్యం దిశగా కేంద్రం అడుగులు వేస్తోంది. ఇప్పటికే వందలాది మంది మావోయిస్టులు మృతిచెందగా.. వేలాది మంది వివిధ రాష్ట్రాల ప్రభుత్వాల ఎదుట లొంగిపోయారు. పలువురు మావోలను ప్రభుత్వం ఇప్పటికే అరెస్ట్ చేసిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం తెలంగాణకు చెందిన 15మంది మావోయిస్టులు అజ్ఞాతంలో ఉన్నారు. ఆ జాబితాలో రాజిరెడ్డి అలియాస్ సంగ్రామ్, మావోయిస్టు కీలక నేత ముప్పాళ్ల లక్ష్మణరావు అలియాస్ గణపతి, పుసునూరి నరహరి అలియాస్ సంతోష్, ముప్పిడి సాంబయ్య, వార్త శేఖర్, జోడే రత్నభాయి, బడే చొక్కారావుల కోసం భద్రతా బలగాలు జల్లెడ పడుతున్నాయి. ఇక ఈ రెండేళ్లలో 588 మంది మావోయిస్టులు తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోయినట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి.

# నేడు ఢిల్లీకి సీఎం చంద్రబాబు..

**/ఫిబ్రవరి 19 ప్రజావినికిడి**
ఈ సదస్సులో భాగంగా ఏపీ ప్రభుత్వం పలు చరిత్రాత్మక ఒప్పందాలకు శ్రీకారం చుట్టనుంది. రాష్ట్రంలోని 10 లక్షల మంది యువతకు ఏఐ, క్వాంటం టెక్నాలజీ, సైబర్ సెక్యూరిటీ వంటి భవిష్యత్ సాంకేతికతల్లో నైపుణ్యాలు కల్పించేందుకు దిగ్గజ ఐటీ సంస్థ ఐబీఎంతో ప్రభుత్వం ఒప్పందం కుదుర్చుకోనుంది. అలాగే, ఏఐ, క్వాంటం టెక్నాలజీలలో పరిశోధన, అభివృద్ధిని ప్రోత్సహించేందుకు యూనిసీసీ సంస్థతో కలిసి 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్' ఏర్పాటు చేయనున్నారు. రాష్ట్రంలో క్వాంటం ఏఐ యూనివర్సిటీ ఏర్పాటు కోసం ఎన్ఐఈఎల్ఐటీ సంస్థతో, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ట్యూటర్ కోసం ఐఐటీ మద్రాస్‌తోనూ ప్రభుత్వం ఎంఓయూలు చేసుకోనుంది. ప్రముఖ టెక్ సంస్థ ఎన్విడియా భాగస్వామ్యంతో రాష్ట్రంలో ఏఐ లివింగ్ ల్యాబ్స్ ఏర్పాటుపై కూడా ఈ సదస్సులో కీలక ప్రకటన చేయనున్నారు. ఉదయం 9:30 గంటలకు జరిగే ప్లీనరీ సెషన్‌లో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ, కేంద్ర మంత్రి జితిన్ ప్రసాద, టీసీఎస్ ప్రతినిధులతో కలిసి చంద్రబాబు ప్రసంగిస్తారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నిర్వహించే రౌండ్‌టేబుల్ సమావేశంలో కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్, డబ్ల్యూఈఎఫ్ సీఈఓ బోర్కే బ్రెండేతో కలిసి కృత్రిమ మేధస్సు అంశంపై చర్చిస్తారు. ఈ పర్యటనలో భాగంగా యునైటెడ్ కింగ్‌డమ్ ప్రతినిధి బృందంతో పాటు అరామ్కో, అడోబ్, ఆటోడెస్క్ వంటి కంపెనీల అధిపతులతోనూ ముఖ్యమంత్రి విడివిడిగా సమావేశమై రాష్ట్రానికి పెట్టుబడులను ఆకర్షించడంపై చర్చలు జరుపుతారు.
కాగా, ఢిల్లీ పర్యటనకు ముందు ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ సాయంత్రం జైపూర్ వెళ్లనున్నారు. కుప్పం ఏరియా డెవలప్‌మెంట్ అథారిటీ ప్రాజెక్టు డైరెక్టర్, ఐఏఎస్ అధికారి వికాస్ మర్మత్ వివాహ వేడుకకు హాజరై, రాత్రికి అక్కడే బస చేస్తారు. రేపు ఉదయం జైపూర్ నుంచి నేరుగా ఢిల్లీకి చేరుకొని ఏఐ సదస్సులో పాల్గొంటారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక
శుక్రవారం 20 ఫిబ్రవరి 2026

# కన్నుల పండువగా భజన్ సంధ్య..



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** అగ్రవంశీ "శ్యామ్ ఫాల్గున మహోత్సవం 2026"ను విజయవంతంగా నిర్వహించారు.కార్యక్రమం శ్యామ్ బాబా మహారాజా అగ్రసేన్ జీ వారి పూజా కార్యక్రమంతో ప్రారంభమైంది. ఈ కార్యక్రమం "హమ్ దో శ్యామ్ ప్రేమీ గ్రూప్,గ్రేటర్ హైదరాబాద్" సహకారంతో మల్కాజిగిరి లో నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.రూపేష్ అగ్రవాల్ (ఉపాధ్యక్షుడు), వికాస్ కేశన్ (కార్యదర్శి), అగ్రవాల్ సమాజ్ సెంట్రల్ శాఖకు చెందిన వారు హాజరయ్యారు. సమాజానికి చెందిన ప్రముఖ సామాజిక సేవకులు అరుణ్ డకోటియా,దిలీప్ పసారీ,ప్రమోద్ కేడియా,సురేష్ అగ్రవాల్,పహాడీ శ్యామ్ మందిర్ పూజారి కార్యక్రమానికి హాజరై కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు.శాఖ తరపున అతిథులందరికీ ప్రసిద్ధ వెల్‌నెస్ కోచ్ లక్ష్మణ్ శర్మ , హర్బల్ లైఫ్ వెల్‌నెస్ సెంటర్ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.

## ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు

**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):ఫిబ్రవరి 19**



ఎల్బీనగర్ నియోజికవర్గం మన్సూరబాద్ డివిజన్ లో చత్రపతి శివాజీ 396వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుద్ద సత్యనారాయణ శివాజీ విగ్రహానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతదేశ చరిత్రలో గొప్ప పోరాట యోధుడు ఛత్రపతి శివాజీ అని అన్నారు. హిందూ సామ్రాజ్య స్థాపనకు శ్రీకారం చుట్టిన ధీరోదాత్తుడు శివాజి అని శివాజీ యొక్క ధైర్యసాహసాలు ప్రతిఒక్కరికి ప్రేరణ అని అన్నారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కదారి బాలకృష్ణ,గోపాల్ రెడ్డి,లక్ష్మణ్ నాయక్,చలపతి,రాజుతదితరులు పాల్గొన్నారు.ం

## గురుకుల పాఠశాలలను భ్రష్టు పట్టిస్తున్న సీఎం



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** తెలంగాణలో గురుకులాను సిఎం రేవంత్ రెడ్డి భ్రష్టు పట్టిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ హేమసుదర్శన్ జిల్లోజు విమర్శించారు.ఆప్ రాష్ట్ర కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. గురుకులాలలో కలుషిత ఆహారం తిని ఆసుపత్రుల పాలు అవుతున్నదుస్థితి ఏర్పడింది. ఇది రాష్ట్రానికి సిగ్గుచేటు. "రైసింగ్ తెలంగాణ" అని చెప్పుకునే రేవంత్ పాలనలో విద్యార్థులు ప్రతిరోజు ఫుడ్ పాయిజన్‌కు గురవుతూ ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ప్రభుత్వ పెద్దలు స్టార్ హోటళ్లలో భోజనం చేస్తూ ప్రజా ధనాన్ని ఖర్చు చేస్తుంటే, పేదల పిల్లలు చదివే గురుకులాల్లో మాత్రం నాణ్యతలేని, కలుషిత ఆహారం పెట్టడం అన్యాయం. "కామన్ డైట్" పేరుతో సంక్షేమ హాస్టళ్లలో సరైన ఆహారం అందడం లేదు.నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలంలో పురుగులున్న అన్నం పెట్టారంటూ విద్యార్థులు రోడ్డెక్కడం ప్రభుత్వం వైఫల్యానికి నిదర్శనం. పాఠశాలలకు, కళాశాలలకు నిధులు పెంచినప్పటికీ అవి గుత్తేదారులు, అధికారులు కుమ్మక్కై పక్కదారి పడుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ప్రతిరోజు ఏదో ఒక గురుకులంలో విద్యార్థులు ఆసుపత్రుల పాలు అవుతున్నారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించడం ప్రభుత్వం బాధ్యత..హోటల్ మేనేజ్‌మెంట్‌లో శిక్షణ పొందిన సిబ్బందితో వంటలు చేయించాలని ఆమ్ ఆద్మీ పార్టీ డిమాండ్ చేసింది లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళనలను చేపడతామని హెచ్చరించారు.

## చంపాపేట లో ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి వేడుకలు




**ప్రజావినికిడి,(చంపాపేట):**ఛత్రపతి శివాజీ మహరాజ్ జయంతి సందర్భంగా చంపాపేట డివిజన్ భారస యువ నాయకులు గండికోట శ్రీనాద్ ఆధ్వర్యంలో బైరామల్ గూడ హనుమాన్ దేవాలయం నుంచి కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయం వరకు శోభాయాత్ర నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీనియర్ భారస నాయకులు,పార్టీ కార్యకర్తలు, అభిమానులు,యువత పాల్గొన్నారు.

## అంతర్జాతీయ ఔషధ మొక్కల సదస్సులో

# పరంపర వైద్యుల పరిమళం..

### మూడవ రోజు ప్రత్యేక ఆకర్షణ..



ప్రసంగిస్తున్న సింహాచలం లక్ష్మణ స్వామి


ఆయుర్వేద పరంపర మూలికా వైద్య మహా సంఘం ప్రతినిధులు

**ప్రజావినికిడి,(హైదరాబాద్):**
హైదరాబాద్ బేగంపేటలోని హోటల్ ది ప్లాజాలో ఫిబ్రవరి 12 నుంచి 14 వరకు ఇన్నోవేషన్స్ ఇన్ మెడిసినల్ ప్లాంట్స్ అండ్ నేచురల్ ప్రోడక్ట్స్ రీసెర్చ్ అనే అంశంపై మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు నిర్వహించబడింది. తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు ఆరోగ్య వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆర్ బి వి ఆర్ ఆర్ మహిళా కళాశాల హైదరాబాద్ సోసైటీ ఫర్ కన్జర్వేషన్ అండ్ రిసోర్స్ డెవలప్మెంట్ ఆఫ్ మెడిసినల్ ప్లాంట్స్ న్యూఢిల్లీ సంయుక్తంగా ఈ సదస్సును నిర్వహించాయి.


సింహాచలం లక్ష్మణ స్వామి

సదస్సును ముఖ్య అతిథి ప్రొఫెసర్ జె ప్రతాప్ రెడ్డి వైస్ చాన్సలర్ కాకతీయ విశ్వవిద్యాలయం ప్రారంభించి సదస్సు సావనీర్ ను ఆవిష్కరించారు. ముఖ్య అతిథిగా డాక్టర్ ఎ సోనిబాలా దేవి వైస్ చైర్పర్సన్, ఎండీ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు పాల్గొన్నారు. ప్రత్యేక ఆహ్వానితులుగా డాక్టర్ గోవింద్ ప్రతాప్ రావు అధ్యక్షుడు ఎస్సీఆర్డీఎంపీ న్యూఢిల్లీ ఎన్ రాజేంద్ర కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డు ప్రిన్సిపల్ డాక్టర్ జె అచ్యుత దేవి డాక్టర్ ఎస్ రవికిరణ్ తదితరులు హాజరయ్యారు. మొదటి రెండు రోజులలో శాస్త్రీయ చర్చలు పరిశోధనా పత్రాల సమర్పణలు ఔషధ మొక్కల ప్రదర్శనలు నిర్వహించ బడ్డాయి.

మూడవ రోజు కార్యక్రమం పరంపర వైద్యులు విశేషంగా పాల్గొనడం తో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఆయుర్వేద పరంపర మూలిక వైద్య మహా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సింహాచలం లక్ష్మణస్వామి పరంపర వైద్యుల ప్రతినిధిగా సదస్సుకు హాజరై వేదికను అలంకరించి స్ఫూర్తిదాయక ఉపన్యాసం చేశారు.ఆయన మాట్లాడుతూ, పరంపర జ్ఞానం ద్వారానే ఔషధ మొక్కల పరిరక్షణ సమర్థవంతంగా జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రకృతి జీవవైవిధ్యం ఔషధ మొక్కల అవసరం మరియు పరంపర వైద్యుల పాత్ర గురించి విపులంగా వివరించారు. పరంపర వైద్యులు ప్రకృతిని కాపాడేవారని, వారిని మరింత ప్రోత్సహించాలని సూచించారు. అతని ప్రసంగాన్ని సభలోని అతిథులు ఎంతో స్ఫూర్తిదాయకంగా అభివర్ణించారు.

ఈ సందర్భంగా త్వరలో వెయ్యి ఔషధ మొక్కలతో బొటానికల్ గార్డెన్ ఏర్పాటు చేయాలనే సంకల్పాన్ని ప్రకటించారు. అవసరమైన మొక్కల డేటా సిద్ధంగా ఉందని, భూమి కేటాయిస్తే తమ ఆధ్వర్యంలో మొక్కలను పెంచి ప్రజలకు అందిస్తామని తెలిపారు. వనమూలికల అవగాహన శిబిరాలు, సెమినార్లు నిర్వహించేందుకు తమ సంఘాన్ని ఎప్పుడైనా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.వారి సెల్ 99082 89830 సంప్రదించాలని సింహాచలం లక్ష్మణస్వామి అన్నారు.

ఈ కార్యక్రమానికి ఆల్ హెర్బల్ ట్రెడిషనల్ ప్రాక్టీషనర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎండి రఫీయుద్దీన్ కూడా పూర్తి సహకారం అందించారు. ఈ రెండు సంఘాల ఆధ్వర్యంలో పరంపర వైద్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పరంపర వైద్య అభివృద్ధికి ఈ సంఘాలు చేస్తున్న కృషిని పలువురు అభినందించారు.

మూడో రోజు సంప్రదాయ వనౌషధ వైద్యులతో "మెడిసినల్ ప్లాంట్స్ అవేర్నెస్ ప్రోగ్రామ్" నిర్వహించారు. ప్రముఖ వక్తలుగా డాక్టర్ కె.నర్సింహ రెడ్డి (రిటైర్డ్ అదనపు డైరెక్టర్, ఆయుష్) డాక్టర్ సురేష్ జకోటియా (రిటైర్డ్ సీనియర్ మెడికల్ ఆఫీసర్, ఆయుష్) పాల్గొన్నారు మొత్తానికి మూడవ రోజు కార్యక్రమం పరంపర వైద్యుల విశేష భాగస్వామ్యంతో అత్యంత విజయవంతంగా సాగి సదస్సుకు ప్రత్యేక గుర్తింపును తెచ్చింది.

మూడవ రోజు కార్యక్రమంలో పరంపర వైద్యులకు, పరంపర వైద్య సంఘాలకు భాగస్వామ్యం కల్పించినందుకు ఎన్ రాజేంద్ర కుమార్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ తెలంగాణ మెడిసినల్ ప్లాంట్స్ బోర్డుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# మీకు దండంరా నాయనా..?

**కష్టపడి పనిచేశా.. ప్రజలను మెప్పించా.. - నాకు ఎవరి సహకారం అందలేదు..**

**కనీసం స్థానిక బీజేపీ నాయకులు కూడా పట్టించుకోలేదు.. - కమలానికి అంటుకున్న గులాబీ చిచ్చు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మీకు దండంరా నాయనా..మీ పంచాయతీ ఏమిటో మీరు చూసుకోండి.. వార్డులో కష్టపడి పనిచేశా..నన్ను నా వాగ్దానాలను నా నడవడికను వార్డు ప్రజలు మెచ్చారు అందుకే అత్యద్భుతంగా ఓట్లు వేశారు.జస్ట్ మిస్..40 ఓట్ల పైచిలుకు తేడాతోనే ఓడిపోయాము. నా సొంత కష్టార్జితం అంతేతప్ప నాకు సహకరించింది ఎవరూ లేరని కేవలం వార్డు ప్రజలు ఓటర్లు సహకరించారని చివరకు నా బిజెపి పార్టీ నాయకులు కూడా చేతులెత్తేశారు. ప్రచారంలో నన్ను ప్రోత్సహించలేదు అంటూ 24 వ వార్డు బిజెపి మహిళా అభ్యర్థిని కొండోజు వకుళా దేవి కుమారుడు పట్టణ బిజెపి యువ నాయకుడు వంశీకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని 24 వ వార్డులో అతి స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోవడం ఎంతో బాధ కలిగించినప్పటికీ రాజకీయాల్లో దిగ్గజమైన మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు విశ్వం సతీమణి మాజీ సర్పంచ్,కౌన్సిలర్ విశాలా విశ్వంపై ఓడినా కూడా తనకు పట్టణంలో ఎంతో గొప్ప పేరు



వచ్చిందని వంశీకృష్ణ తెలిపారు.వారు పోటీలో గెలవచ్చు కానీ నేను ప్రజల హృదయాలను మాత్రం పూర్తిగా గెలిచాను అని ఎందరో పార్టీలకు అతీతంగా తనను మెచ్చుకున్నారని ఒక కమిట్మెంట్ తో పనిచేశానని ఇలాంటి పరిస్థితుల్లో తనకు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మరెవరో ఆర్థిక సహకారం అందించారన్న ప్రచారం మాధ్యమాల్లో జరుగుతుండడం తనకు చాలా బాధ కలిగించిందని పేర్కొన్నారు.తన కష్టార్జితంతో ప్రతి ఓటును బిజెపికి కూడగట్టానని మమ్మల్ని ఏ నాయకుడు ఆదుకోలేదని కనీసం ప్రచారంలో సూచన సలహాలు కూడా చేయలేదని పార్టీ ఇంచార్జ్ అందే బాబయ్య మొదలు,శ్రీ వర్ధన్ రెడ్డి,పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డిలు కూడా సహకరించలేదని వంశీకృష్ణ సంచలన వ్యాఖ్యలు చేశారు. తను ఓడినా గొప్ప గౌరవంగా భావిస్తున్నానని స్వల్ప మెజార్టీతో దిగ్గజాలపై ఓడిపోవడం వల్ల పట్టణంలో తనకు పేరు ప్రఖ్యాతులు వచ్చాయని గుర్తు చేశారు. అనవసరమైన అభాండాలు తమ పోటీపై వేయకూడదు అని సోషల్ మీడియాలో ఆయా పార్టీ పార్టీల కార్యకర్తలకు అప్పీలు చేశారు.

## చత్రపతి శివాజీ జయంతి వేడుకల్లో

# పాల్గొన్నఎమ్మెల్యే సుధీర్ రెడ్డి..





**ప్రజావినికిడి,(ఎల్బీనగర్):**
ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా యువకులతో భారీ ర్యాలీతో మాన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపును ప్రారంభించారు.

ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ, హిందూ స్వరాజ్య స్థాపకుడు, ధైర్యసాహసాల ప్రతీక,ప్రజాహిత పరిపాలనకు ఆదర్శప్రాయుడైన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కు తన వినమ్ర నివాళులు అర్పిస్తున్నట్లు తెలిపారు.ఆయన దేశభక్తి, పరాక్రమం, ధర్మనిరతమైన పాలన నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు.ప్రతి భారతీయుడు ఆయన చూపిన మార్గంలో నడుచుకుంటూ సమాజాభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి,డివిజన్ అధ్యక్షులు జక్కిడి మల్లారెడ్డి,జగదీష్ యాదవ్,జక్కిడి రఘువీర్ రెడ్డి పలువురు సీనియర్ నాయకులు,కాలనీ అధ్యక్ష,కార్యవర్గ సభ్యులు,కార్యకర్తలు,పార్టీ అభిమానులు,
యువత,మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శివాజీ జయంతి వేడుకలు



**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** ఛత్రపతి శివాజి జయంతి వేడుకలను గాంధీ కుట్టర్ యూత్ అసోసియేషన్ హిమాయత్‌నగర్ ఖైరతాబాద్ నియోజకవర్గం పరిధిలోని హిమాయత్‌నగర్ గాంధీ కుట్టర్ వద్ద గాంధీ కుట్టర్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా శివాజీ వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా యువతలో దేశభక్తి, ధైర్యసాహసం, స్వాభిమానాన్ని నింపిన మహానేత శివాజీ మహారాజ్ స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని కేశబోయిన శ్రీధర్ అన్నారు.ఈ వేడుకల్లో అర్జున్ సింగ్,తుల్జారామ్, మల్లికార్జున్, కార్తిక్,నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి..

## నివాళులర్పించిన బిఆర్ఎస్ నాయకులు

**ప్రజావినికిడి,(కొత్తపేట):ఫిబ్రవరి19,**
ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా చైతన్యపురి డివిజన్ ఫణిగిరి కాలనీలో బిఆర్ఎస్ నాయకులు తోట మహేష్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి, శివ ప్రకాష్,అజయ్, ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ, శివాజీ మహారాజు ఒక్క మహాయోధుడు మాత్రమే కాదు ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని పరిపాలించిన గొప్ప నాయకుడిని అన్నారు.ధైర్యం దేశభక్తి ధర్మ పరిరక్షణలో ఆయన చూపిన సంకల్ప బలం నేటి తరానికి గొప్ప స్ఫూర్తి అని తెలిపారు. యువత శివాజీ మహారాజ్ ఆశయాలను ఆదర్శంగా తీసుకొని సమాజంలో న్యాయం నిజాయితీ సేవ భావంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.



# కార్యకర్తలు అన్ని రంగాల్లో ఎదగాలి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## శ్రీను నాయక్ ఫార్చునర్ వాహన కొనుగోలు పట్ల అభినందనలు



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**కార్యకర్తలు అన్ని రంగాల్లో గొప్పగా ఎదగాలి.. మంచిగా బ్రతకాలి సమాజంలో ఒక గొప్ప గుర్తింపు రావాలి అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అభిప్రాయపడ్డారు. గురువారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఆదివాసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శ్రీను నాయక్ నూతన ఫార్చునర్ వాహనం కొనుగోలు చేసిన సందర్భంగా ఎమ్మెల్యే ఆశీర్వాదం కోసం క్యాంపు కార్యాలయానికి వచ్చారు.ఈ సందర్భంగా వాహనాన్ని రిబ్బన్ కట్ చేసి ఎమ్మెల్యే ప్రారంభించారు. శ్రీను నాయక్ కు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ప్రెస్ వెంకటేష్ పై మాజీ కౌన్సిలర్ దాడి..

## బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ పై పోలీసులకు ఫిర్యాదు..

## మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ ప్రవర్తనపై విచారణ జరపాలి..

## బార్ లో అనేకమంది పై విచ్చలవిడిగా దాడులు చేశారని విమర్శలు..

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ బిఆర్ఎస్ మాజీ కౌన్సిలర్ రేటికల్ నందీశ్వర్ స్థానిక కాంగ్రెస్ నాయకుడు ప్రెస్ వెంకటేష్ పై విరుచుకుపడ్డాడు. ఓ బార్ లో జరిగిన ఈ దాడి సంఘటనను బాధితుడు ప్రెస్ వెంకటేష్ 100 డయల్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుడు ప్రెస్ వెంకటేష్ కథనం ప్రకారం..గురువారం సాయంత్రం మహారాజా ధాబాలో స్థానిక మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ తనపై దాడికి తెగబడ్డట్టు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నాడు.తను కొట్టిన దెబ్బల వల్ల వారం రోజుల వరకు శారీరకంగా తనకు ఇబ్బందికర పరిస్థితులు ఏర్పడ్డాయని వెంకటేష్ తెలిపారు. అకారణంగా రాజకీయ వైరుధ్యాల వల్ల తనపై దాడి చేశాడని ఆరోపించారు. గతంలో మాజీ కౌన్సిలర్ నందీశ్వర్ అనేక మందిపై ఇదే బార్ లో దాడి చేశాడని దానికి సంబంధించిన వీడియోలు ఇతర ఫిర్యాదు పత్రాలను మీడియాకు విడుదల చేశారు.



# అమ్మవార్లను దర్శించుకున్న టీఎన్జీవోస్ నేత రాజ్ కుమార్



**ప్రజావినికిడి, (హైదరాబాద్):** టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ అసోసియేట్ ప్రెసిడెంట్, టీఎన్జీవోస్ యూనియన్ స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ హైదరాబాద్ అధ్యక్షుడు కె.ఆర్ రాజ్ కుమార్ కుటుంబ సభ్యులు శ్రీకాళహస్తి శివుడు, జ్ఞానప్రసూనాంబిక మాత ఆలయాలను, వెల్లూరులోని స్వర్ణ దేవాలయం, నారాయణి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉద్యోగులు సుఖ సంతోషాలతో ఉండాలని అమ్మవార్లను వేడుకున్నట్లు ఆయన తెలిపారు.

# మ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేయాలి




**ప్రజావినికిడి, (హిమాయత్ నగర్):** సిపిఐ వందేళ్ళ పోరాట చరిత్ర స్ఫూర్తితో,ఇటీవల మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ సాధించిన విజయాల ఉత్సాహంతో కమ్యూనిస్టు పార్టీని మరింత బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త అంకితభావంతో కృషి చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ ఘన విజయం సాధించడం, ముఖ్యంగా కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బాధ్యతలను కైవసం చేసుకోవడం పట్ల కూనంనేని సాంబశివరావుకు సిపిఐ రాష్ట్ర మహిళా నేతలు అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపిఐ రాష్ట్ర కార్యాలయం మగ్దూంభవన్ కూనంనేని సాంబశివరావుకు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు బాగం హేమంత్ శ్రామిక మహిళా ఫోరమ్ రాష్ట్ర కన్వీనర్ పి.ప్రేమ్ పావని, ఎఐటియుసి రాష్ట్ర కార్యదర్శి నండూరి కరుణ కుమారి, మహిళా సమాఖ్య రాష్ట్ర నాయకులు పడాల నళిని, సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ పుష్పగుచ్ఛాలందించి శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ శ్రేణులు చేసిన కృషి,పార్టీ శ్రేయోభిలాషులు, ప్రజలు కమ్యూనిస్టు పార్టీ పట్ల చూపిన అభిమానాన్ని ఈ సందర్భంగా సాంబశివరావు వారికి వివరించారు. ఇదే ఒరవడిని భవిష్యత్ లో కూడా కొనసాగించాలని మహిళా నేతలకు సూచించారు.

# మా చెల్లెమ్మ గెలుపు అభివృద్ధికి పిలుపు

## సీఎస్కే గ్రీన్ విల్లాస్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి



10వ వార్డు కౌన్సిలర్ నడికుడ శ్రావణి కి సన్మానం

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
మా చెల్లెమ్మ వరుసగా మరోసారి కౌన్సిలర్ గా గెలిచింది..మా వార్డు అభివృద్ధి పథంలో నడిచింది.



ఇలాంటి గెలుపు మలుపులు మరెన్నో ఎదురు కావాలని ఈ ప్రాంత అభివృద్ధికి తనవంతు సహకారం అందించాలని పట్టణ 10వ వార్డులోని సీఎస్కే విల్లాస్ డెవలప్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి కోరారు. గురువారం రాత్రి 10వ వార్డ్ కౌన్సిలర్ నడికుడ శ్రావణికి పెద్ద ఎత్తున సన్మాన కార్యక్రమం చేపట్టారు.సీఎస్కే వెంచర్ నుండి పెద్ద ఎత్తున పెద్దలు తదితర అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు.ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, పనిచేసే నాయకురాలికే పట్టం కట్టారని
ఈ గెలుపు పదో వార్డు ప్రజలకు అంకితం అని పేర్కొన్నారు. కౌన్సిలర్ శ్రావణి మాట్లాడుతూ, ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో తనను ఎన్నికల్లో ఆదరించి



అభిమానించి గెలుపు ఇచ్చారని ప్రజలకు తాను ఎల్లవేళలా రుణపడి ఉంటానని వార్డును అన్ని విధాల అభివృద్ధి చేస్తానని అన్నారు. ప్రజల సహకారాన్ని
ఎప్పటికీ మర్చిపోలేనని ఆమె పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ మహిళా నాయకురాలు రమాదేవి సోమశేఖర్, శివరాం,రంజిత్, శ్రీనివాస్,సాదత్, రాజా,మతిన్, మసీన్,రాజేష్, రవివర్మ,సుధీర్, చంద్రశేఖర్, కృష్ణ,వరప్రసాద్, ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, భవన్ సింగ్,ఎంకే సింగ్,దినేష్ రాయ్,బాల సుబ్రమణ్యం, కాలనీ పెద్దలు, బ్రహ్మారెడ్డి, టిఆర్ఎస్ నాయకులు అబ్దుల్ రబ్ జమ్మి, వరప్రసాద్, శ్రీనివాస రావు, వెంకటరమణ, యూసఫ్ బామ్మన్, మనోహర్,అబ్దుల్, శ్రీరామ్ మూర్తి, ముంతాజ్, సునీత,కాలనీ వాసులందరూ సన్మాన కార్యక్రమానికి హాజరయ్యారు.

# భారత జాతి వీరత్వానికి ప్రతీక...ఛత్రపతి శివాజీ..

## టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్

## జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త''



**ప్రజావినికిడి,(నాగోల్):**
భారతదేశంలో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించి,మొఘల్ సామ్రాజ్యానికి ధీటుగా ఎదురొడ్డి, స్త్రీలను గౌరవిస్తూ, హిందూ ధర్మ పరిరక్షణకు జీవితాన్ని అంకితం చేసిన మహావీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి అంతర్జాతీయ ఆర్య వైశ్య ఫెడరేషన్ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్త అన్నారు.
ఆ మహానుభావుడి జయంతి సందర్భంగా నాగోల్ డివిజన్ పరిధిలోని జైపూరి కాలనీ లో జైపూరి కాలనీ శివాజీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన శోభ యాత్ర లో ఆయన పాల్గొన్నారు.
ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ఆయన వీరత్వం, ధైర్యం, న్యాయపాలనను స్మరించుకుంటూ ఘనంగా నివాళులు అర్పిస్తున్నాం అని తిరుగులేని మరాఠా రాజ్య స్థాపకుడు,మత సామరస్యానికి పట్టం కట్టిన ఆదర్శ పాలకుడు, అసమాన పోరాట యోధుడు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిరంజీవి గౌడ్, భవాని గౌడ్ , అనంతుల రాజిరెడ్డి,జైపూరి కాలనీ అసోసియేషన్ అధ్యక్షుడు యాదగిరి,యాధి లాల్ బిఆర్ఎస్ పార్టీ నాయకులు బీజేపీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

## ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకల్లో పాల్గొన్నమాజీ మేయర్ చిగిరింత పారిజాత..



**ప్రజావినికిడి,(మహేశ్వరం):**
మహేశ్వరం నియోజకవర్గంలోని జీహెచ్ఎంసీ పరిధిలోని బాలాపూర్ డివిజన్ లో ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు మాజీ కార్పొరేటర్ వంగేటి ప్రభాకర్ రెడ్డి,కాలని వాసులు, యువకులు తదితరులు.

## బాలాపూర్ లో శివాజీ జయంతి వేడుకలు.




**ప్రజావినికిడి,(బాలాపూర్):**గురువారం రోజు బాలాపూర్ ఆర్సీఐ రోడ్ కేంద్రంలో శివాజీ జయంతి వేడుకలు హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి ఆ కార్యక్రమములో పాల్గొని ప్రసంగించిన బీజేపీ రాష్ట్ర నేత కోలన్ శంకర్ రెడ్డి శివాజీ జయంతి అంటే ఒక గొప్ప దేశభక్తుడు, హిందూ శక్తి కి వేడుకలు జరపడం అన్నారు.దేశం కోసం ధర్మం కోసం అందరం ఏకం కావాలన్నారు. కార్యక్రమములో వి లక్ష్మారెడ్డి, విజయకుమార్, నవారు శ్రీనివాస్ రెడ్డి,పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి గడ్డం వెంకటేష్,జోరల ప్రభాకర్,రామిడి శేఖర్ రెడ్డి మునగాల ప్రభాకర్ రెడ్డి,పి.సుధాకర్, లక్ష్మణ్ రాజ్ ఆర్ మహేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, మల్లేష్ సీతారాంరెడ్డి, ఆటాపురం శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇంతింతై ఎదగాలి..!

## జర్నలిస్ట్ "కేపీ" ఆశీస్సులు తీసుకున్న కౌన్సిలర్ అశోక్ యాదవ్..

## కౌన్సిలర్ అశోక్ యాదవ్ ను అభినందించిన కేపీ..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ధర్మం ద్వారా ప్రజలను పాలించిన గొప్ప చక్రవర్తిగా ఆనాడు చరిత్రలో అశోకుడు నిలిచాడనీ.. అలాగే చటాన్ పల్లి ప్రాంతాన్ని కూడా అశోకుడిలా పాలించాలని షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ కేపి ఆశీర్వదించారు. మున్సిపల్ ఎన్నికలు బిఆర్ఎస్ పార్టీలోనే అత్యధిక 546 ఓట్ల మెజార్టీ సాధించిన డైనమిక్ యువ లీడర్ నందారం అశోక్ యాదవ్ ను ప్రత్యేకంగా అభినందించారు.

గురువారం సాయంత్రం సీనియర్ జర్నలిస్ట్ కేపి,రాఘవేందర్ గౌడ్ తదితర పాత్రికేయులను ప్రత్యేకంగా కలుసుకొని ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా జర్నలిస్టు కేపీ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఎన్నికలకు ముందు పార్టీలు రాజకీయాలు ఉంటాయని ఆ తర్వాత సమాజంలో అందరిని కలుపుకొని వెళ్లాలని వార్డును అన్ని విధాల ప్రజల ఆశలకు ఆకాంక్షలకు అనుగుణంగా పాలించాలని సూచించారు. మీడియా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని సత్ప్రవర్తనతో ప్రజల మనసు దోచుకోవాలని పేర్కొన్నారు. కౌన్సిలర్ అశోక్ యాదవ్ మాట్లాడుతూ, తనకు భారీ మెజార్టీ రావడం పట్ల ప్రజల కు ఈ సందర్భంగా మరోసారి మీడియం ముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పేరు ప్రతిష్టలను ఇనుమడింపజేయడంతో పాటు ప్రజలు మంచి ఆదరణ లభించిందని ప్రజల ఆకాంక్షకు అనుగుణంగా నడుచుకుంటానని వార్డును అన్ని విధాల రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రిపోర్టర్ శివ, పేపర్ శివ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలి

## షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

## పశుసంవర్ధక వైద్యులతో సమీక్ష సమావేశం



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాద్ నగర్ నియోజక వర్గంలో పని చేస్తున్న వెటర్నరీ వైద్యులతో షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,




షాద్ నగర్ లో పోస్టింగ్ తీసుకొని డిప్యుటేషన్ పై ఇతర ప్రాంతాల్లో పని చేస్తున్న ఉద్యోగుల డిప్యుటేషన్ లను వెంటనే రద్దు చేయాలని జిల్లా వెటర్నరీ అధికారి శ్రీనివాస్ రావు ను ఆదేశించారు. నియోజక వర్గంలో ఖాళీగా ఉన్న 22 వెటర్నరీ అసిస్టెంట్ ఖాళీలను వెంటను భర్తీ చేయుటకు రాష్ట్ర మంత్రివర్యులు వాకాటి శ్రీహరి దృష్టికి తీసుకెళ్తాను అని అన్నారు. అదేవిధంగా దశల వారీగా వెటర్నరీ బిల్డింగ్ ల మరమ్మత్తు చేస్తామని హామీ ఇచ్చారు.

# నీకూ.. నాకూ దోస్త్ కటీఫ్..

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి నిజంగా సిగ్గుపడాల్సిన ఓ వైఫల్యం..!!





**ప్రజావినికిడి,(హైదరాబాద్):**

రాయొద్దనే అనుకున్నా.! కటువుగా ఉన్నా సరే ఓ నిజం.! రేవంత్ రెడ్డి తన రెండున్నరేళ్ల పదవీకాలంలో సిగ్గుతో తలదించుకోవాల్సిన వైఫల్యం జర్నలిస్టులు-అక్రెడిటేషన్లు.! ఈరోజుకూ దాన్ని పెంట పెంట చేసి పెట్టారు.! పెడుతున్నారు. ఇక ఆ పెంట వడ్డించటమే తరువాయి.

### రేవంత్ రెడ్డి దౌర్భాగ్యం ఏమిటంటే..:

జర్నలిస్టులు ఎవరూ ఓ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డిని దూషించరు. ఆయనో అవకాశ వాది. ఎర్ర పార్టీ ముసుగులో 'చలి' కాసుకునే దౌర్భాగ్యంమ జీవితం. తనకు అవేమీ పట్టవు. ఒక సీపీఆర్వో మల్సూర్‌ను తప్పుపట్టరు. పట్టాల్సిన అవసరం లేదు. అసలు తను మాజీ బ్యూరోక్రాట్ తప్ప, 'జర్నలిజం' అంటే తెలియదు.! ఒక ఐ అండ్ పీఆర్ కమిషనర్ ప్రియాంక, ఆమెకు అసలేమీ తెలియదు పాపం.! చివరగా పొంగులేటి.. తన గురించి ఏం చెప్పినా వేస్ట్.. ఎందుకంటే తనకు అండగా నిలబడ్డ నన్నే పట్టించుకునే తీరిక లేదు. (అవాంఛనీయ కౌగలింతలు, అన్నా.. ఇవన్నీ ఎందుకు.?)

### 'జర్నలిస్టు ద్రోహి'గా రేవంత్ రెడ్డి:

వీళ్లంతా కలిసి రేవంత్ రెడ్డిని చివరకు 'జర్నలిస్టు ద్రోహి'గా మార్చేస్తున్నారు. ఈ నిజం తనకు తెలియకపోతే తన దౌర్భాగ్యం అది. అసలే ఇళ్ల స్థలాల విషయంలో 'ఆహో ఓహో' అని చప్పట్లు కొట్టించుకుని, ఇప్పుడు తెల్లమొహం వేసి, జర్నలిస్టు సర్కిళ్లలో మస్తు విమర్శలకు గురవుతున్నాడు. నీ హామీకి ఏం విలువ ఉన్నట్టు పాలకా..? నీకూ జర్నలిస్టు ద్రోహి కేసీయార్‌కూ ఇక ఏం తేడా ఉన్నట్టు..?!

### రేవంత్ ఎవరిని నమ్ముకున్నాడో ..!:

పోనీ, అక్రెడిటేషన్లు..? తను ఎవరిని నమ్ముకున్నాడో గానీడ పాపం, రెండేళ్ల నుంచి దానికి ఓ దశ లేదు, ఓ దిశ లేదుడ సంక్షేమం అన్నారు, సమగ్ర హెల్త్ కార్డులు అన్నారు, చివరకు పొంగులేటి తనకు ఏం తెలుసో లేదో తెలియదు గానీ ఏకంగా 44 వేల అక్రెడేషన్ కార్డులు అన్నాడుడ ఆలూ లేదు, చూలూ లేదు,, అసలు ఆ నంబర్ ఎలా వచ్చింది..? అంటే, తన టీమ్ అంత దరిద్రంగా ఉందీ, తనకు ఏమీ అర్థం కావడం లేదూ అని అర్థం

### ఐ.పిటీ టు యు ఆల్:

ఐ పిటీ పొంగులేటి.. ఐ పిటీ శ్రీనివాస్ రెడ్డి, ఐ పిటీ ప్రియాంక, ఐ పిటీ మల్సూర్.... కాదు ఐ పిటీ రేవంత్ రెడ్డి... (నాకు అక్రెడిటేషన్ ఇవ్వకపోయినా సరే, ఐనా దరఖాస్తు కూడా చేసుకోలేని దౌర్భాగ్యండ అంత చెత్తా సిస్టం ప్రిపేర్ చేశారు. అంత పెంట పెంట చేసేశారు దీన్ని... ఇన్ని నెలలైంది కదా..! దరఖాస్తులకు ఓ పూల్ ప్రూఫ్ సిస్టం ఏర్పాటు చేశారా..? లేదు, అదీ చేత కాలేదు..)

### శ్రీమాన్ రేవంత్ రెడ్డీ.!:

శ్రీనివాస్‌రెడ్డి అనే కేరక్టర్‌ను కాసేపు పక్కన పెట్టండి. నిజంగా ఓ రియల్ జర్నలిస్టు అక్రెడిటేషన్ కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం ఉందా.? లేదు. దీనికన్నా ఓ ఐఏఎస్ పరీక్ష రాసి క్రాక్ చేయడం డెడ్ ఈజీ.! అసలు దరఖాస్తు పోర్టల్ ఏమిటో తెలియదు.! ఎవరో షేర్ చేశారు, అది ఓపెన్ కాదు.! ఓపెన్ అయినా సరే, అనేకానేక షరతులు, పేపర్లు, డాక్యుమెంట్లు, అపాయింట్‌మెంట్ లెటర్లు.! మీరేమైనా ఉద్యోగాలు ఇస్తున్నారా శ్రీమాన్ రేవంత్ రెడ్డీ.!

### నేను రాయకుంటే కాంగ్రెస్ బతికి బట్టకలేదా.? రేవంత్

అన్నింటికీ మించిన జోక్: ఫ్రీలాన్స్ జర్నలిస్టులు.. పక్కాగా చెబుతున్నా, వీళ్లు ప్రిపేర్ చేసిన అర్హతల్లో ఒక్కడంటే ఒక్కడికీ ఈ కేటగిరీలో అక్రెడిటేషన్ రాదు. మెయిన్ స్ట్రీమ్‌లో ఆరు నెలల్లో పదో ఇరవయ్యో బైలైన్‌తో ఆర్టికల్స్ వచ్చి ఉండాలట.! అవి లేకపోతే వాడు ఫ్రీలాన్సర్ కాదా.! వెల్ నోటెడ్ వెబ్ సైట్లలో వందల ఆర్టికల్స్ రాసినవాడు అసలు జర్నలిస్టే కాడా..? ఎవరు పెట్టారు ఈ నిబంధనలు..?

### పాపం వెటరన్స్:

వెటరన్ జర్నలిస్టులకూ ఇదే తంటా.. ఏవేవో అడిగారు. అసలు ఆ పోర్టల్ అంటూ ఓపెన్ అయితే కదా.! ఎన్నెన్నో కాగితాలు, అప్‌లోడ్స్, ఎంబీ లిమిట్స్, పదే పదే ఎర్రర్స్‌డ ప్రపంచంలో "ది గ్రేటెస్ట్" అని అవార్డు ఇవ్వాల్సింది ఈ పోర్టల్ మెయింటెనెన్స్ వాడిని, ఈ అర్హతలు పెట్టినవాడిని.!అవును, అంతిమంగా రేవంత్ రెడ్డిని..!!

(32 సంవత్సరాల నా అక్రెడిటేషన్ తీసుకోవాలనే ప్రస్థానానికి ఈరోజు "నీళు ,, నివాళ్లు"లు వదిలాను. పుణ్యం ఈ సీఎంకే దక్కుగాక.! నీ మంత్రి ది గ్రేటెస్ట్ పొంగులేటి పనితీరును చూసి నువ్వు గర్వపడి కాలర్ ఎగరేసుకోవచ్చుగాక.! నాకు ఓ మంచి మిత్రుడు కావచ్చు కాక.! బట్ నేను అనంచిన్ని వెంకటేశ్వరరావుని.. మిమ్మల్ని క్షమిచను.!)

### సమస్త తెలంగాణ జర్నలిస్టు లోకం బండబూతులు:

అసలు ఈ అక్రెడిటేషన్ల జీవో చూశాక మీడియా కార్డుల పేరిట జర్నలిస్టుల్లోనూ వర్గీకరణ తీరు చూసి, సమస్త తెలంగాణ జర్నలిస్టు లోకం బండబూతులు తిట్టింది. తరువాత నాలుక కర్చుకుని, చెంపలేసుకుని ఏవో సర్దబాటుగా, అందరికీ ఇస్తాం అన్నారు. ఆ సవరణ జీవో ఏది..?

### చివరగా...:

అక్రెడిటేషన్లతో ఏమొస్తుందీ అని..? రైల్వే పాసుల్ని అశ్విని వైష్ణవ్ అనే ఓ కేరక్టర్ రద్దు చేసి పారేసింది థాంక్స్ టు మోడీ. తనెప్పుడూ కామన్ మ్యాన్ కోణంలో ఆలోచించి ఏడిస్తే కదా.! అసలు సీనియర్ సిటెజిన్లకే ద్రోహం చేశారు కదా రైల్వే ప్రయాణాల్లో.. మిగిలింది బస్సు పాసులు..! సగం మంది కూడా ఆ పాసులు తీసుకోవడం లేదు.!

### హెల్త్ కార్డులు:

అసలు ఒక్క కార్పొరేట్ హాస్పిటల్‌ను చూపించండి, ఈ కార్డుల్ని ఆనర్ చేస్తున్నవాటిని..! మరింకేముంది అంటారా..? ప్రభుత్వ గుర్తింపు అనేది ఓ గౌరవం, ఓ గుర్తింపు. అంతకుమించి ఏమీ లేదుడమీ. మరి ఈ మాత్రం మొక్కుబడి సాయానికీ ఇన్ని ఏడుపులు దేనికి..? రేవంత్ రెడ్డీ. నిజంగా ఈ కోణంలో నువ్వు పెద్ద ఫ్లాప్.. ఫ్లాపున్నర..,!! అక్కడికి ఏదో రిటైర్డ్ వాళ్లకు పెన్షన్లు ఇస్తున్నట్టు, నెత్తిన మోస్తున్నట్టు..!!

### సారీ, బ్రదర్స్...:

అక్రెడిటేషన్ కమిటీలో సభ్యులుగా ఎంపికైనవాళ్ల పట్ల నా సానుభూతి... ఈ విషయంలో అల్లం నారాయణను, పాత కేసీయార్ సర్కారును మెచ్చుకోవడానికి నాకేమీ భేషజాలు లేవు....

### ఇంకొన్ని చెప్పుకోవాలి..:

10 లక్షల సర్క్యులేషన్ ఉన్నవాడికీ అదే పది మంది స్టాఫ్ అవసరమైతే, లక్ష సర్క్యులేషన్ ఉన్నవాడికీ అదే పది మంది కావాలి. అందరూ చేసేది అదే పని. మరి సర్క్యులేషన్‌ను బట్టి అక్రెడిటేషన్ల సంఖ్య అనేది ఏ ప్రామాణికం..? ఈ రూల్స్ ఫ్రేమ్ చేసినవాళ్లకు మినిమం జర్నలిస్టిక్ సెన్స్ లేదని చెప్పడానికి మరో ఉదాహరణ, వెబ్ జర్నలిస్టులు. గత ఆరు నెలల్లో కనీసం అయిదేసి లక్షల వ్యూయర్స్ అట. పక్కా ఆంధ్రా సినిమా సైట్లకు తప్ప ఇంకెవడికీ ఉపయోగపడదు ఇదిడ ఎవరిని ప్రమోట్ చేస్తున్నట్టు వీళ్లు..? అపాయింట్‌మెంట్ లెటర్లు పెట్టాలట మిగతావాళ్లు. అసలు ఎన్ని మీడియా సంస్థలు ఈ అపాయింట్‌మెంట్ లెటర్లు ఇస్తున్నాయో.? కూడా తెలియదా ఈ రూల్స్ ఫ్రేమ్ చేసినవాళ్లకు..? సరే, అపాయింట్‌మెంట్ లెటర్లు ఇస్తాం, వేజ్ బోర్డు జీతాలిప్పిస్తుందా ఈ ప్రభుత్వం..?! ఇలా ఎన్నో, ఎన్నెన్నో..!!

**అంకితం**: ఇలాంటి దౌర్భాగ్యుల చేతుల్లోకి వెళుతుందని తెలికయ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు ఈ కథనం అంకితం..

(రచయిత)
**అనంచిన్ని వెంకటేశ్వరరావు**
ప్రముఖ పరిశోధన పాత్రికేయులు, అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర జర్నలిస్టుల సంక్షేమ సంఘం..

# గులాబీ కోటలో గుప్పుమన్న గ్రూపు రాజకీయాలు..




**"షాద్ నగర్ మున్సిపల్" "బిఆర్ఎస్" కు జస్ట్ మిస్సా..!?**

**"బిఆర్ఎస్" లో టార్గెట్ కానున్న నేత ఎవరు..?**

**ఇంటి దొంగల భరతం పడతామంటున్న క్యాడర్..**

**షాద్ నగర్ "బిఆర్ఎస్" లో మున్సిపల్ రచ్చ..**

**దొంగ చాటు రాజకీయాలు ఎవరివి..? దొర రాజకీయాలు ఎవరివి..?**

**బిఆర్ఎస్ ఓటమి ఎవరి ఖాతాలోకి..?**

**ఎలక్షన్ టార్గెట్ నవీన్ రెడ్డా..? లేదా అంజయ్యానా..?**

**11 మందిని కౌన్సిలర్లుగా గెలిపించిన అంజయ్య యాదవ్ సత్తాపై ఎవరేం అంటున్నారు..**

**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ బిఆర్ఎస్ పార్టీలో మున్సిపల్ ఎన్నికల లొల్లి మొదలైంది.. అధికార పార్టీకి కూడా అంతుచిక్కని వ్యూహంతో గట్టి పోటీ ఇచ్చి 11 మున్సిపల్ కౌన్సిలర్ స్థానాలను నిలబెట్టుకున్న తీరుపై పార్టీలో క్యాడర్ మధ్య అంతర్మదనం జరుగుతుంది.
షాద్ నగర్ మున్సిపల్ పీఠం తృటిలో బీఆర్ఎస్ ఖాతా నుండి తప్పింది అన్న ధోరణి ఇప్పుడు ఆ పార్టీని ఆవేదనకు ఆందోళనకు గురిచేస్తుంది. కలిసికట్టుగా రాజకీయ శత్రువులు ఎదుర్కుంటే కాంగ్రెస్ ఖతం అయ్యేది అని ఇప్పుడు ఆలోచనలో పడ్డారు గులాబీ తమ్ముళ్లు. ఇంతవరకు బాగానే ఉంది కానీ ఇప్పుడే సోషల్ మీడియాలో వార్ మొదలైంది. ఎన్నికల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి అంతర్గతంగా బిఆర్ఎస్ ఓటమికి కారకుడు అయ్యాడని ఓవర్గం ఆరోపిస్తుండగా, ఒకవేళ నవీన్ రెడ్డి చేతిలో ఎన్నికలు పెట్టి ఉంటే కాంగ్రెస్ పార్టీ ఖతం అయ్యేదని మరో వర్గం ఆరోపిస్తుంది. మున్సిపల్ ఎన్నికల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా ఎవరికి క్రెడిట్ దక్కింది ఎవరికి క్రెడిట్ పోయింది..పక్కన పెడితే ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ ల మధ్య సఖ్యత లేని కారణంగా ఈ పీఠం కదిలిపోయిందని పార్టీలోని తటస్తులు అంటున్నారు. ఎన్నికల్లో 11మంది కౌన్సిలర్లను గెలిపించుకొని సత్తా చాటిన
మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ కు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఈ ఎన్నికల్లో అడ్డు తగిలారా? అన్న ప్రశ్న కూడా ఇప్పుడు ఉత్పన్నమవుతుంది.
మరోవైపు ఎమ్మెల్సీ తెరవెనుక తన అనుచరులను గెలిపించుకున్నారన్న సంతోషం ఎమ్మెల్సీ వర్గంలో వ్యక్తం అవుతుంది. ఎవరికి వారే ఎన్నికలపై పోస్టుమార్టాలు చేసుకుంటున్నారు. మొన్న జరిగిన మున్సిపల్ ఎన్నికల పరిస్థితిని పరిశీలిస్తే.. కాంగ్రెస్,బిఆర్ఎస్ పార్టీల మధ్య మొత్తం పోలైన ఓట్ల తేడా 825 ఓట్లు మాత్రమే. ఈ రేంజ్ లో ఓట్లు ప్రతిపక్షం సంపాదిస్తుందని కూడా ఎవరు అంచనా వేయలేదు.ఒక్క హలో షాద్ నగర్ మాత్రమే తన సర్వేలో కాంగ్రెస్ 18 సీట్లకు బలంగా ఉంటుంది ఏమైనా పొరపాట్లు చేసుకుంటే మూడు సీట్లు తగ్గే అవకాశం ఉంటుందని సరిగ్గా అంచనా వేసింది. అలాగే జరిగింది కూడా..ఇకపోతే మొత్తం వార్డులు 28 కాగా మొత్తం ఓటర్లు 53,407. మొత్తం పోలైన ఓట్లు 40,713 (మహిళలు 20,473 పురుషులు 20,240) పోలింగ్ శాతం:76.26 నమోదయింది, ఇకపోతే 16,586 ఓట్లు బిఆర్ఎస్ కు రాగా
కాంగ్రెస్ పార్టీకి 17,411 ఓట్లు వచ్చాయి. ఇంత పకడ్బందీగా జరిగిన టిఆర్ఎస్ వ్యూహం మరికొన్ని సీట్లు సాధించి ఉంటే పరిస్థితి వేరేలా ఉండేది అన్న అనుమానాలు పార్టీ వ్యక్తం చేస్తుంది. గులాబీ పార్టీకి సీట్లు చేజారిన అంశంలో తప్పు ఎవరిది? తెర వెనుక రాజకీయం ఎవరిది తెరపై రాజకీయం ఎవరిది? అన్న పోస్టుమార్టం క్యాడర్ మధ్య చర్చ జరుగుతుంది.

### విషయం ఏమిటంటే..?

మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పార్టీ ఇన్చార్జిగా ప్రస్తుతం వ్యవహరిస్తున్నారుఆయన వ్యూహాత్మకమైన ధోరణి అవలంబించి 11 స్థానాలను సాధించుకోగలిగారని కార్యకర్తలు అంటున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి తెరవెనుక నాటకాలు ఆడకపోతే మరిన్ని సీట్లు సాధించి కాంగ్రెస్ పార్టీని డైలామాలో పడేసేవారమని కొందరు అంటున్నారు. ఎనిమిదో వార్డు పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి ఎం.బిక్షపతి ఇటీవల మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ఇండిపెండెంట్ అభ్యర్థి బిఎస్ సుధీర్ కు కొమ్ముకాశారని పార్టీ ఫండ్ పంపించారని మీడియాకు చెప్పడంతో మరోసారి గులాబీ కోటలో గ్రూపు విభేదాలు గుప్పుమన్నాయి. ఆ తర్వాత తొమ్మిదవ వార్డులో కూడా పార్టీ అభ్యర్థిని అక్కడ కాదని విపక్ష అభ్యర్థికి కూడా ఆర్థిక సహకారం అందించారని అక్కడ కూడా బిఆర్ఎస్ సిట్టింగ్ కౌన్సిలర్ స్థానాన్ని నిలబెట్ట లేకపోయిందని అంటున్నారు. 24వ వార్డులో కూడా అధికార పార్టీకి చెందిన అభ్యర్థిని ఓడించేందుకు బిఆర్ఎస్ అభ్యర్థిని కాదని బిజెపి అభ్యర్థికి అంతర్గత పోత్తు పెట్టుకున్నారన్న మరో వాదన కూడా పార్టీ వర్గాలు తెరపైకి తెస్తున్నాయి. నవీన్ రెడ్డి మున్సిపల్ ఎన్నికల్లో వేలు పెట్టకపోతే మరిన్ని ముఖ్యమైన సీట్లు వచ్చేవని ఒకవేళ ఇంకో మూడో నాలుగు సీట్లు వచ్చి ఉంటే పరిస్థితి వేరేగా ఉండేదని 100% సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకునేదని ఇప్పుడు అంతర్మదనం చెందుతున్నారు.

**నవీన్ రెడ్డి ఉంటే.. గులాబీ జెండా ఎగిరేది..!**

ఆయన ఉంటే మున్సిపల్ లో గులాబీ జెండా ఎగిరేది అంటూ పార్టీలో అంతర్మదనం ప్రారంభమైందని ఓ వార్త సోషల్ మీడియాలో నవీన్ రెడ్డి అభిమానులు హల్చల్ చేస్తున్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నవీన్ రెడ్డి కీలకపాత్ర పోషించి ఉంటే ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు చుక్కెదురయ్యేదని మరో వర్గం అంటున్నారు. కాంగ్రెస్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ స్వగ్రామం వీర్లపల్లిలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి వ్యూహాత్మక ధోరణితో వ్యవహరించి అక్కడ తన అనుచరుని గెలిపించుకున్నాడని, తాను అనుకున్న వారిని మునిసిపాలిటీలో కూడా గెలిపించుకోగలిగాడని,ఎమ్మెల్సీ తలుచుకుంటే ఇంకా మరిన్ని స్థానాలు వచ్చేవని జస్ట్ మిస్ మున్సిపల్ పీఠం అంటూ ఇప్పుడు నవీన్ రెడ్డి అభిమానులు కూడా హల్చల్ సృష్టిస్తున్నారు. సొంత గ్రామంలోని ఎమ్మెల్యే సర్పంచ్ సీటును గెలిపించుకోలేని అంశాన్ని తెరపైకి తెస్తూ పట్టణంలో పూర్తిస్థాయిలో గెలుపొందాలంటే భవిష్యత్తులో నవీన్ రెడ్డి తెరపై పనిచేయాల్సిన అవసరం ఉంటుందని అంటున్నారు. నవీన్ రెడ్డిని మున్సిపాలిటీలో ప్రచారానికి రాకుండా అడ్డుకున్నది ఎవరు? అంజయ్యను నవీన్ రెడ్డిని సమన్వయం చేయలేక తప్పు చేసిన పాపం అగ్రనాయకులదేనా అని తటస్తులు అంటున్నారు. మున్సిపల్ ఫలితాలలో అంతర్గతంగా నవీన్ రెడ్డి మద్దతు చూసుకొని చాలామంది గెలిచారని, ఆయన ఆర్థిక సహకారం కూడా పరిపుష్టిగా అందడంతో ఎన్నికలు అయ్యాక అతన్ని ఒక్కొక్కరు వరుస పెట్టి కలుస్తున్నారని మరికొందరు ఉప్పందిస్తున్నారు. అంతర్గత విభేదాల నేపథ్యంలో కొందరు తమకు అనుకూలంగా పరిస్థితులు మార్చుకునేందుకు అంజయ్య,నవీన్ రెడ్డిల మధ్య మరింత పచ్చగడ్డి వేస్తున్నట్లు సమాచారం. ఇద్దరు కలిస్తే చిత్తడి చిత్తడే.. అని మరికొందరు అంటున్నారు. విభేదాలు పక్కన పెట్టి శత్రువును ఎదిరిస్తే బిఆర్ఎస్ గులాబీ కోట ముందు గడ్డి పీకే మొనగాళ్లు కూడా కనిపించే వారు కారని అంటున్నారు. టిఆర్ఎస్ పార్టీని నియోజకవర్గంలో బతికించేది పూర్వ వైభవం తెచ్చేది ఎలా అనే దానిపై తటస్తులు కూడా అంతర్మదనం చెందుతున్నారు. అంజయ్య,నవీన్ రెడ్డి గ్రూపు రాజకీయాల మధ్య సామాన్య కార్యకర్తలు, నాయకులు నలిగిపోతున్నారని వీళ్ళ పంచాయతీ మా చావుకు వచ్చిందని మరికొందరు అంటున్నారు. కలిసి శత్రువుని కొడితే మేంబాగుపడే వారం కదా ? అని మరి కొందరు అంటున్నారు. తెరపైకి వచ్చిన బిఆర్ఎస్ మున్సిపల్ పంచాయతీ రచ్చ ఎందాక వెళ్తుందో చూడాలి..? అయితే ఒకటి మాత్రం కార్యకర్తలు బేరీజు వేసుకుంటున్నారు. ప్రజల అభిమానంతో బిఆర్ఎస్ పార్టీకి అనుకూల పరిస్థితులు ఉన్నప్పటికీ దానిని అంతర్గత విభేదాల వల్ల వైభవాన్ని కోల్పోయారని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తప్పు ఎవరిది? ఒప్పు ఎవరిది? దొరలా పోరాడింది ఎవరు? దొంగలా తెరవెనుక రాజకీయం చేసింది ఎవరు? సాక్షదారాలలతో సహా అధిష్టానానికి ఫిర్యాదులు చేసుకునేందుకు రెండు వర్గాలు సిద్ధమైనట్లు విశ్వసనీయ సమాచారం.

## కొత్తపేట డివిజన్ బిజెపి ఉపాధ్యక్షులు సంగ్రామ్ ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు





**ప్రజావినికిడి,(కొత్తపేట): ఫిబ్రవరి19,**
కొత్తపేట డివిజన్ మోహన్ నగర్లోచత్రపతి శివాజీ మహారాజ్ గారి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాన్ని కొత్తపేట డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షులు సంగ్రామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తపేట డివిజన్ మాజీ కార్పొరేటర్ నాయికోటి పవన్ కుమార్ హాజరై, శివాజీ మహారాజ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయికోటి పవన్ కుమార్ మాట్లాడుతూ,శివాజీ మహారాజ్ ధైర్యం,పరాక్రమం, దేశభక్తి, ధర్మరక్షణకు ప్రతీక. ఆయన చూపిన మార్గం యువతకు స్ఫూర్తిదాయకం. మన సమాజంలో ఐక్యత,న్యాయం, ధర్మబద్ధత కోసం శివాజీ మహారాజ్ ఆశయాలను ఆచరణలో పెట్టాలి" అని పేర్కొన్నారు. అలాగే,శివాజీ మహారాజ్ జీవితం ప్రతి భారతీయుడికి ఆదర్శమని, యువత ఆయన చరిత్రను తెలుసుకుని దేశాభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. జయంతి కార్యక్రమం అనంతరం కార్పొరేటర్ స్థానిక ప్రజలకు, పాదచారులకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపేట డివిజన్ బిజెపి అధ్యక్షులు మంచి రాజేష్ కుమార్, జంగారెడ్డి,వగ్గుల సుందర్ నారాయణ, ఠాగూర్ ఉపేందర్ సింగ్ చౌహాన్, కాటా విజయ గౌడ్, ఠాగూర్ రాజ్ కుమార్,గోవర్ధన్ ఠాగూర్,స్థానిక నాయకులు, కార్యకర్తలు, కాలనీ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని జయంతి వేడుకలను విజయవంతం చేశారు.

## కబడ్డీ టోర్నమెంట్ ని ప్రారంభించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి

**క్రీడాకారులకు మొదటి బహుమతి క్రింద 50,000 ఇస్తానని హామీ ఇచ్చిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**






**ప్రజావినికిడి,షాద్ నగర్):**పరాయి పాలన నుండి ప్రజలను విముక్తి చేసి,స్వీయ పరిపాలన అందించాలనే లక్ష్యంతో మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించిన 17వ శతాబ్దపు గొప్ప యోధుడు పరిపాలనా దక్షుడు ఛత్రపతి శివాజీ అని ఎమ్మెల్సి నవీన్ రెడ్డి అన్నారు. కొందుర్గు మండల కేంద్రంలో ఛత్రపతి శివాజీ జయంతి సందర్భంగా అయన విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం చత్రపతి శివాజీ యూత్ కొందుర్గు వారి ఆధ్వర్యంలో 12వ రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ రూరల్ కబడ్డీ టోర్నమెంట్ 2026ను స్థానిక మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సి నవీన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీన ప్రాంతాలలో కబడ్డీ క్రీడది ప్రధమ స్థానమని ఈ టోర్నమెంట్ మొదటి బహుమతికి అవసరమైన ప్రైజ్ మనీ రూపాయలు 50,000 అందిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపిపి రాజేష్ పటేల్,మజి జెడ్పిటిసి తనయుడు రామకృష్ణ,బీఆర్ఎస్ సీనియర్ నాయకులు రవీందర్ రెడ్డి,దర్గ రాంచెంద్రయ్య, బాబురావు జగదీశ్ గౌడ్,కొందుర్గు సర్పంచ్ ప్రభాకర్,ఉపసర్పంచ్ చంద్రశేఖర్,ఉమెంతల్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్ రెడ్డి,టేకులపల్లి సర్పంచ్ నర్సిమ,రేగడి చిల్కమర్రి సర్పంచ్ శ్వేతాశివ,శివాజీ యూత్ సభ్యులు,వార్డు మెంబెర్స్ వసూరి,నవీన్,లింగం సంజు, శ్రీకాంత్,క్రిష్ణ,జిల్లెడ్ చౌదరిగూడ మండలం సర్పంచ్లు రవీందర్ నాయక్,కన్న జంగయ్య,వార్డు సభ్యులు గాలిగూడెం శేఖర్,ఎదిరా నర్సింలు, పీర్జాపూర్ దశరథం,రమేష్, మాన్యనాయక్ చెన్నయ్య,మల్లేష్,కుమార్ బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జీవన్ ధార ఔషదాల నిర్వహణ ఆధ్వర్యంలో..

**మున్సిపల్ చైర్మన్ బసవేశ్వర్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్ లకు సన్మానం..**





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
షాద్ నగర్ పట్టణంలోని ప్రభుత్వ కమ్యూనిటీ ఆసుపత్రి ఆవరణలో ఉన్న ప్రభుత్వ జీవన్ ధార జనరిక్ ఔషదాల నిర్వాహకులు జక్కు జ్ఞాన ప్రసూన,పొగాకు శైలజ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్,షాద్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ లను మర్యాదపూర్వకంగా సన్మానించారు. ఇటీవల మున్సిపల్ ఎన్నికలలో విజయం సాధించి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో చైర్మన్ గా ప్రమాణ స్వీకారం చేసిన శుభ సందర్భంగా మర్యాదపూర్వకంగా వారు జనరిక్ ఔషధాల షాపులో సన్మానం చేశారు. ఈ సందర్భంగా పూల మొక్కను జ్ఞాపకంగా అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెహబూబ్ తదితరులు ఉన్నారు.

## మైనారిటీలకు సీఎం రేవంత్ రెడ్డి పెద్దపీట..!

**సంక్షేమ పథకాలతో చేయూత..**

**ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి..**

**ప్రజావినికిడి,(ఉప్పల్):**
రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ముస్లిం మైనారిటీలకు పెద్దపీట వేస్తున్నట్లుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు.
అభివృద్ధి,సంక్షేమ పథకాలతో చేయూత అందిస్తూ ఉపాధి కల్పిస్తున్నట్టుగా చెప్పారు.
మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను మంత్రి మొహమ్మద్ అజారుద్దీన్, ప్రభుత్వం సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ ప్రారంభించారని తెలిపారు.
ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన
ముస్లిం ఫకీర్ / దూదేకుల,ఇతర బలహీన ముస్లిం మైనారిటీలు 5గురికి
మోపెడ్(ఈ-బైక్)లను,"ఇందిరమ్మ మైనారిటీ మహిళ



యోజన పథకం" కింద 35 మంది మైనారిటీ మహిళలకు రూ.50 వేల చొప్పున 100 శాతం సబ్సిడీ కింద చెక్కులను గురువారం పరమేశ్వర్ రెడ్డి పంపిణీ చేశారు.
ఇదే కాకుండా "ఇందిరమ్మ మైనారిటీ మహిళ శక్తి" పథకం కింద మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు, మైనారిటీ యువతకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ ప్రారంభం కోసం వర్క్ ఆర్డర్ల జారీ,తదితర సంక్షేమ పథకాలను కూడా కొత్తగా రాష్ట్రంలో అమలు చేస్తున్నట్టుగా ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి చెప్పారు.

**ఉప్పల్ నియోజకవర్గంలోని లబ్ధిదారుల వివరాలు**
మోపెడ్ (ఈ- బైక్)ల లబ్ధిదారులు:
మొహమ్మద్ అబ్దుల్ ఖలీద్, వేలుపునూరి ఖదీర్ బాషా,మిద్దె దూదేకుల హుస్సేన్, మొహమ్మద్ యాసిన్,పసుపుల మహబూబ్ సుభాని.
ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన పథకం లబ్ధిదారులు రూ.50 వెళ్ళు ఆర్థిక సహాయం.
అయేషా బేగం,షేక్ రసూల్ బి.ఖాదర్ బి, సాఫీగా,రేష్మా బేగం,ఎం.డి ముంతాజ్ బేగం, నజమీం బేగం, నజీమ్ సుల్తానా, నసీం బేగం,షాహీ, సైడ్ నూర్ జహాన్, తెలబటి చిన్న కాసిం బి,జరీనా బేగం,షబానా బేగం,కౌసర్ ఫాతిమా, వేలుపురి కాసిం బి,పోతుగంటి పీరంబై , మహమ్మద్ ఫహీమ్ బేగం.కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అకిటి ఆగం రెడ్డి,శ్రీకాంత్ గౌడ్,ముల్కపల్లి రాజేష్ ముదిరాజ్,విట్టల్ నాయక్,శ్రీనివాస్ యాదవ్, సర్ఫురాజ్,వంశీ, ఆఫ్జాల్ భాయ్ , అన్వార్,ఫహీమ్, హుస్సేన్త నాగూరు బాషా,అల్లా బాషా,మౌలానా, నవీసబ్,మస్తాన్ అన్వార్ బాషా, మల్లికార్జున, సిద్ధమా తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డిని కలిసిన 22వ వార్డు కౌన్సిలర్ అనిత రఘునాథ్ యాదవ్



**ప్రజావినికిడి,(షాద్‌నగర్):**
మున్సిపాలిటీలో నూతనంగా 22వ వార్డు కౌన్సిలర్‌గా ఎన్నికైన నడికూడ అనిత రఘునాథ్ యాదవ్ బుధవారం మున్సిపల్ కమిషనర్ సునీత రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కమిషనర్‌ను శాలువాతో సన్మానించి,వార్డు అభివృద్ధికి పూర్తి సహకారం అందించాలని కోరారు. అనిత రఘునాథ్ యాదవ్ మాట్లాడుతూ,ప్రజలు తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తన తొలి కర్తవ్యమని తెలిపారు. 22వ వార్డులో మౌలిక వసతుల మెరుగుదల,పారిశుద్ధ్యం, రహదారులు,తాగునీరు,వీధి దీపాల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారిస్తామని చెప్పారు. కమిషనర్ సునీత రెడ్డి కూడా అభివృద్ధి కార్యక్రమాల్లో పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ సమావేశం మున్సిపాలిటీలో అభివృద్ధికి కొత్త దిశగా భావించబడుతోందిప్రజల ఆశలు నెరవేర్చే దిశగా అధికార యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగుతామని కౌన్సిలర్ స్పష్టం చేశారు.

## కొత్తూరు లో ఘనంగా శివాజీ మహారాజ్ జయంతి



**ప్రజావినికిడి ,(షాద్ నగర్):** నియోజకవర్గంలోని కొత్తూరు మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని కొత్తూరు మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు ఆమడపురం రణధీర్ గౌడ్ ఆధ్వర్యంలో ఆ మహనీయుని జయంతి వేడుకలు జరుపుకోవడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మహబూబ్నగర్ పార్లమెంట్ కొ కన్వీనర్ అమడాపురం నరసింహ గౌడ్ బిజెపి కొత్తూరు మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు ఎర్రవల్లి నాగరాజ్ చారి,సీనియర్ నాయకులు బిజెపి జిల్లా కౌన్సిల్ నెంబర్ మంగలి రమేష్ పాల్గొన్నారు.
ఈ సందర్భంగా కొత్తూరు బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షులు అమలాపురం రణధర్ గౌడ్ మాట్లాడుతూ, బానిసత్వాన్ని భరించేది లేదని బరిగీసి పోరాడిన మరాఠా యోధుడు,అతి చిన్న వయసులోనే స్వరాజ్య స్వప్నాన్ని సాకారం చేసిన మహావీరుడు, మహిళలను గౌరవిస్తూ మత సామరస్యాన్ని కాపాడిన గొప్ప పరిపాలకుడు దేశం,ధర్మం,ప్రజల సంక్షేమం కోసం ప్రాణాన్నే ఫణంగా పెట్టిన మహనీయుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి కొత్తూరు మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి కోస్గి మల్లేష్ సీనియర్ నాయకులు ఏనుగు సుధాకర్ రెడ్డి ,సీనియర్ నాయకులు తుప్పరా గణేష్ వేణుగోపాల్ చారి, కొత్తూరు మున్సిపాలిటీ ఉపాధ్యక్షులు వడ్ల ప్రభాకర్,ఏనుగు విజయ్ భాస్కర్ రెడ్డి ,కార్యదర్శులు సురేష్ గౌడ్,శివ నాయక్,శ్రీశైలమప్ప, సతీష్ ,ప్రమోద్ మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 26 నుంచి తెలంగాణ బడ్జెట్ సమావేశాలు

### 28న బడ్జెట్ ప్రవేశ పెట్టనున్న భట్టి

హైదరాబాద్,/**ఫిబ్రవరి 19 ప్రజావినికిడి** తెలంగాణ అసెంబ్లీ బ్జడెట్ సమావేశాల తేదీ ఖరారైంది. ఈనెల 26 నుంచి శాసనసభ సమావేశాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. మొదటి రోజు ఉభయ సభలను ఉద్దేశించి గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రసంగించనున్నారు. మరుసటి రోజు గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ జరుగనుంది. ఫిబ్రవరి 28న అసెంబ్లీలో 2026-27 ఆర్థిక సంవత్సరానికి గాను బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. సారి సభను 10 నుంచి 15 రోజులపాటు నిర్వహించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలుస్తోంది. బడ్జెట్ రూపకల్పనపై సర్కార్ కసరత్తు ముమ్మరం చేసింది. ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలో శాఖల వారీగా ప్రీ బ్జడెట్ సమావేశాలను పూర్తి చేశారు. అన్ని శాఖల మంత్రులు, అధికారులతో మంత్రి భట్టి విక్రమార్క సమీక్షలు నిర్వహించారు. ఈసారి బ్జడెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయనున్నట్లు తెలుస్తోంది. రైతు సంక్షేమం, మహాలక్ష్మి, ఇందిరమ్మ ఇళ్లు, గృహజ్యోతి వంటి ఆరు గ్యారంటీల అమలుకు భారీగా నిధులు కేటాయించే అవకాశం ఉంది. కొత్త సంక్షేమ పథకాలు, నీటిపారుదల, మౌలిక సదుపాయాలు, పట్టణాభివృద్ధి వంటి అంశాలపైనా ప్రభుత్వం దృష్టి సారించనుంది. ఈసారి అసెంబ్లీ సమావేశాల్లో పెన్షన్ల విషయంలో కీలక నిర్ణయాన్ని ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

## ఉచిత వైద్య శిబిరంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని శ్రీనివాస్ నగర్ గవర్నమెంట్ స్కూల్లో హరే కృష్ణా హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి కొలుకుల జగన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైద్యులు ఉచితంగా నిర్వహించిన డెంటల్ పరీక్షలను ఆయన ప్రారంభించారు. కోలుకుల జగన్ మాట్లాడుతూ, గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు ఉచిత డెంటల్ చికిత్స చేయడం చాలా సంతోషకరం అలాగే విద్యార్థులకు పంటి రక్షణకు అవగాహన చేసిన డాక్టర్ హరి కి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెచ్‌ఎం. కిషన్ నాయక్. హరే కృష్ణ హాస్పిటల్ డాక్టర్స్ హరి డాక్టర్ గణేష్ అనూష మౌనిక పూజిత మనోజ్ డాక్టర్ రాహుల్ నాయకులు భాను ప్రకాష్,సంతోష్ ప్రవీణ్ ఖయ్యూం సంపత్ రెడ్డి సునీల్ రెడ్డి చంద్రకళ శైలజ తదితరులు పాల్గొన్నారు.

## మార్చి మొదటి వారంలో డబల్ బెడ్ రూముల పంపిణీ..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటన..

### డబుల్ బెడ్ రూమ్ లను అధికారుల బృందంతో కలిసి పరిశీలించిన ఎమ్మెల్యే..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):** మున్సిపాలిటీ పరిధిలో త్వరలో రెండు పడకల ఇళ్ల పంపిణీకి త్వరలో రంగం సిద్ధం గత ప్రభుత్వంలో నిర్మించినప్పటికీ అందుకోలేని పరిస్థితి లబ్ధిదారులది. ఇక ఎలాంటి జాప్యం లేకుండా వారికి ఇంటిని ఇవ్వాలి.. వారి స్వప్నాలను సాకారం చేయాలి అన్న ఉద్దేశంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రంగంలోకి దిగారు. ఇంతకుముందే అక్కడ మురుగు కాల్వ పనులు, తాగునీటి పనులు, విద్యుత్ సమస్యలు,ఇతర మరమ్మత్తుల నిమిత్తం నిధులు అందజేసిన ఆయన గురువారం పనులను పరిశీలించారు. మార్చి మొదటి వారం కల్లా లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వడం జరుగుతుందని, ఈలోపే ఇక్కడ మిగిలిపోయిన కార్యక్రమాలు అన్నిటిని పూర్తిచేసి సంసిద్ధం చేయాలని ఆదేశాలు జారీ చేశారు.



## అడ్డగోలు పాటలతో బాబును బద్నాం చేస్తున్నారు..

### బీఆర్ఎస్ యూట్యూబ్ ఛానల్ పై మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు ఆగ్రహం..

### చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు..



**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
తెలంగాణ ఇవ్వాలంటూ కేంద్రానికి లేఖ రాసి తన వంతు సహకారాన్ని అందించిన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను తెలంగాణ ఉద్యమాన్ని అణిచివేసే ప్రయత్నం చేశారంటూ యూట్యూబ్ ఛానల్ లో పాట రావడం పై మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు యూట్యూబ్ ఛానల్ పై చర్యలు తీసుకోవాలని కోరుతూ బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ సైబర్ క్రైమ్ అధికారికి ఫిర్యాదు చేశారు. కేసిఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన యూట్యూబ్ ఛానల్ లో పెద్దాయన అనే పాట ఒకటి వచ్చింది. ఈ పాటలో చంద్రబాబు నాయుడు హయాంలో తెలంగాణ రాష్ట్ర ఉద్యమాన్ని అణిచివేసినట్లు, ఉద్యమకారులను చంపినట్లు అర్థం వచ్చేలా పాట ఉంది. అందులో చంద్రబాబు నాయుడు ఫోటోను కూడా జత చేయడం గమనార్హం. దీనిపై మాజీ ఎమ్మెల్యే తీవ్ర అభ్యంతరాన్ని వ్యక్తం చేశారు. ఈ పాటకు సంబంధించిన చరణాలు చంద్రబాబు నాయుడు వ్యక్తిత్వాన్ని, ఆయన పనితనాన్ని కించపరిచేలా ఉన్నాయని అన్నారు. టిఆర్ఎస్ నాయకులు తమ గొప్పతనాన్ని చాటుకునేందుకు ఒక ఆదర్శ నాయకుడు, సీనియర్ నేతపై విషం చిమ్మారని ఆరోపించారు. ఈ పాటను జత చేసిన యూట్యూబర్లపై చర్య తీసుకోవాలని ఆయన పోలీసులను కోరారు. పోలీసులు వెంటనే చర్యలు తీసుకోకపోతే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు.

## షాపూర్ నగర్ కళావతి నగర్ కాలనీలో నెలకొన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశం.. కోలన్ హన్మంత్ రెడ్డి..







**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని షాపూర్ నగర్ డివిజన్, కళావతినగర్‌లో ఉన్న సమస్యల పై రెండు రోజుల క్రితం నియోజకవర్గ కొలన్ హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి బస్తీవాసులు విన్నవించుకున్నారు. ఈ మేరకు హన్మంత్ రెడ్డి స్వయంగా అక్కడికి వెళ్లి పరిస్థితిని పరిశీలించి,మౌలిక సదుపాయాల అంశంపై సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో మాజీ కార్పొరేటర్ బట్ట పాల కృష్ణ, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మహిళా అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి,సిద్దనోల సంజీవరెడ్డి, మైసిగారి శ్రీనివాస్ బస్తీ వసూలు పాల్గొన్నారు.

## ధైర్యం, దేశభక్తి, పరిపాలనా దక్షతకి ప్రతీక చత్రపతి శివాజీ మహారాజ్ : బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):**
132 - జీడిమెట్ల డివిజన్ శ్రీ రాఘవేంద్ర కాలనీలోని శివాజీ సర్కిల్ వద్ద సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఛత్రపతి శివాజీ 396 జయంతి కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పీ విప్,ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ముఖ్యఅతిథిగా హాజరై ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహానికి పూలమాలవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,ధైర్యం,దేశభక్తి, పరిపాలనా దక్షతకి ప్రతీక చత్రపతి శివాజీ అని, దేశరక్షణ,దేశభక్తికి ఛత్రపతి శివాజీ చూపిన మార్గాన్ని నేటి యువత ఆదర్శవంతంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు నారాయణ, ప్రధాన కార్యదర్శి ఉమాపతిరావు, ఉపాధ్యక్షులు సతీష్,సభ్యుల కోటేశ్వరరావు, సోలార్ శ్రీనివాస్, ఉపేంద్ర,కృష్ణారెడ్డి, స్థానిక బిఆర్ఎస్ నాయకులు, నాయకురాల్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి పౌరుడు జాతీయ భావం కలిగి ఉండాలి.. : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

### షాద్ నగర్ లో ఘనంగా ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు..హాజరైన ప్రజాప్రతినిధులు, నాయకులు..





**ప్రజావినికిడి,(షాద్ నగర్):**
ఛత్రపతి శివాజి దీరత్వం,రాజ్యానితి అమోగం అని, ఆయన అందించిన సేవలు నేటికీ చరిత్రలో నిలిచిపోయాయనిఆయన చూపిన మార్గంలో నేటి యువత ప్రయాణించాలని, ప్రతి పౌరుడు జాతీయ భావం కలిగి ఉండాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం షాద నగర్ పట్టణంలో అరె కటిక సంఘం ఆధ్వర్యంలో ఛత్రపతి శివాజి మహారాజ్ 396వ జయంతి వేడుకలు అంగరంగా వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మున్సిపల్ చైర్మన్ అగ్గనూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్,బీజేపీ నేతలు అందె బాబయ్య,శ్రీవర్ధన్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,నూతన కౌన్సిలర్లు దిలీప్, చందులాల్ సంతోషి బాయ్, మాజీ ఎంపీపీ ఖాజా ఇద్రిస్, పట్టణ పురాప్రముఖులు భారీగా హాజరయ్యారు. అరె కటిక యూత్ ఆధ్వర్యంలో పట్టణ ముఖ్యకూడాలిల్లో భారీ బైక్ ర్యాలీ చేపట్టారు. అనంతరం ఏర్పాటు చేసిన సభ వద్ద ఉన్న ఛత్రపతి శివాజి విగ్రహనికి ఎమ్మెల్యే,తదితర నేతలు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సంఘం ఆధ్వర్యంలో ప్రజాప్రతినిధులనునాయకులను శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

శివాజీ ఆశయాలు మనందరికీ స్ఫూర్తిదాయకం ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, భారతీయ సాహసానికి, పౌరుషానికి నిలువుటద్దం ఛత్రపతి శివాజీ మహారాజ్ అని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. శివాజీ మహారాజ్ కేవలం ఒక రాజు మాత్రమే కాదు, అణగారిన వర్గాల ఆత్మగౌరవం కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. అతి తక్కువ వయసులోనే మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించి, సామాన్య ప్రజల కోసం 'స్వరాజ్యం' స్థాపించిన ఘనత శివాజీదని ఆయన అన్నారు. పరాయి స్త్రీలను తల్లులుగా గౌరవించిన ఉన్నత సంస్కృతి శివాజీ మహారాజ్ దని, ఆయన చూపిన బాటలో నేటి యువత నడవాలని పిలుపునిచ్చారు. అపారమైన యుద్ధ నైపుణ్యంతో శత్రువులను గడగడలాడించిన ఆయన వ్యూహాలు నేటికీ ప్రపంచవ్యాప్తంగా ప్రశంసలు పొందుతున్నాయని గెరిల్లా యుద్ధతంత్రాన్ని ఎన్నో దేశాలు ఆదర్శం తీసుకున్నాయని గుర్తుచేశారు. కులమతాలకు అతీతంగా పాలన సాగించిన శివాజీ మహారాజ్ ఆశయాల సాధనకు తాము కూడా నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అదేవిధంగా బీజేపీ నేతలు అందె బాబయ్య,శ్రీవర్ధన్ రెడ్డి,విష్ణు వర్ధన్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ బస్వం,వైస్ చైర్మన్ అందే మోహన్ తదితరులు ఛత్రపతి శివాజి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆరెకటిక సంగం అధ్యక్షులు బీ.నర్సింగ్, ఉపాధ్యక్షులు కె. నవీన్,ప్రధాన కార్యదర్శి బి.శివ, డైరక్టర్ ప్రసాద్, ప్రకాష్, మాజీ అధ్యక్షులు బాలాజీ, బి.శంకర్,సంఘం యువకులు, పెద్దలు తదితరులు భారీగా పాల్గొన్నారు.

## చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న నర్సారెడ్డి.. భూపతి రెడ్డి..



**ప్రజావినికిడి,(కుత్బుల్లాపూర్):** చత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో కొంపల్లి(పోచమ్మ గడ్డ) లో ఏర్పాటుచేసిన చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతి రెడ్డి. ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ, ఛత్రపతి శివాజీ మహారాజ్ మొఘలులను ఎదిరించి,పశ్చిమ భారతదేశంలో హిందూ స్వరాజ్యాన్ని స్థాపించిన గొప్ప యోధుడు మరియు మరాఠా సామ్రాజ్య నిర్మాతఅని, శివనేరి కోటలో జన్మించిన ఆయన గెరిల్లా యుద్ధతంత్రం, నావికాదళం, మరియు ధైర్యసాహసాలు నేటికీ ఆదర్శనీయమని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కొంపల్లి మున్సిపాలిటీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, మాజీ కౌన్సిలర్ శివకుమార్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షులు సదానందం,మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్,జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు కందాడి సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు గోపాల్ రెడ్డి,భరత్, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు యశ్వంత్ కులకర్ణి, శివ,పూర్ణచందర్, బాలాజీ ప్రకాష్ భారీ సంఖ్యలో మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక






# అందరి పెదాలపై నవ్వులు పూయించే చిత్రం

హీరో సత్యదేవ్ తన కొత్త చిత్రానికి శ్రీకారం చుట్టారు. సత్యదేవ్ నటిస్తున్న 15వ చిత్రమిది. ఈ చిత్రాన్ని త్రిశూల్ విజినరీ స్టూడియోస్ బ్యానర్ పై బి.నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు. పూర్తి ఎంటర్ టైనింగ్ స్క్రిప్ట్ తో దర్శకుడు లక్ష్మీనారాయణ పుట్టంచెట్టి రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో ఫరియా అబ్దుల్లా నాయికగా నటిస్తోంది. బుధవారం హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో ఈ మూవీ పూజా కార్యక్రమాలతో ఘనం గా ప్రారంభమైంది. ఈ ప్రారంభోత్సవానికి బ్లాక్ బస్టర్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ముఖ్య అతిథిగా హాజరై హీరో హీరోయిన్లపై క్లాప్ ఇచ్చారు. యంగ్ ప్రొడ్యూసర్ వంశీ నందిపాటి కెమెరా స్విచ్ ఆన్ చేశారు. లక్ష్మీనారాయణ పుట్టంచెట్టి ఫస్ట్ షాట్ కు డైరెక్షన్ చేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్ లక్ష్మి నారాయణ పుట్టంచెట్టి మాట్లాడుతూ "అందరి పెదాలపై నవ్వులు పూయించే చిత్రమిది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ కు వెళ్తున్నాం. రామ్ మిరియాల మా సినిమాకు మంచి మ్యూజిక్ చేస్తున్నారు"అని అన్నారు

# 'ఉస్తాద్ భగత్ సింగ్' నుంచి సెకండ్ సింగిల్ ప్రోమో రిలీజ్

పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులకు 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్ర బృందం నుంచి మరో అప్ డేట్ వచ్చేసింది. ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ సినిమాలోని రెండో పాట ప్రోమోను మేకర్స్ నేడు విడుదల చేశారు.'ఆరా ఆఫ్ ఉస్తాద్' పేరుతో వస్తున్న ఈ రెండో పాట ప్రోమోను గురువారం విడుదల చేశారు. ఈ పూర్తి లిరికల్ వీడియోను ఫిబ్రవరి 22న విడుదల చేయనున్నట్లు మేకర్స్ తెలిపారు. ఈ పాటకు ఆస్కార్ అవార్డు గ్రహీత చంద్రబోస్ సాహిత్యం అందించగా, రాక్‌స్టార్ దేవి శ్రీ ప్రసాద్ స్వరాలు సమకూర్చారు. ఇక, ఈ చిత్రాన్ని మార్చి 26న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల చేయనున్నట్లు నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ అధికారికంగా ప్రకటించింది. 'గబ్బర్ సింగ్' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత పవన్ కల్యాణ్, దర్శకుడు హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో వస్తున్న సినిమా కావడంతో దీనిపై అంచనాలు ఆకాశాన్నంటుతున్నాయి.ఈ సినిమాలో పవన్ కల్యాణ్ సరసన శ్రీలీల, రాశీ ఖన్నా హీరోయిన్లుగా నటిస్తున్నారు. ఆర్. పార్తిబన్, అశుతోష్ రాణా, గౌతమి తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. వేసవి సీజన్‌లో రాబోతున్న తొలి పెద్ద సినిమా ఇదే కావడంతో బాక్సాఫీస్ వద్ద సందడి ఖాయమని అభిమానులు భావిస్తున్నారు.





: రానా

# జీవితంలో ఒంటరిగా ఉండడం అదే తొలిసారి

'బాహుబలి' చిత్రంలో భల్లాలదేవ పాత్రతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన రానా దగ్గుబాటి, ఆ సినిమా కోసం తన శారీరక రూపాన్ని పూర్తిగా మార్చుకున్న విషయం తెలిసిందే. అయితే ఆ తర్వాత తన జీవితంలో జరిగిన అనూహ్య పరిణామాల గురించి తాజాగా ఒక ఇంటర్వ్యూలో ఆయన భావోద్వేగంగా మాట్లాడారు. అన్నింటికంటే ఆరోగ్యం ముఖ్యమని నాకు ఆ సమయంలోనే తెలిసిందని పేర్కొన్నారు. తనకు తీవ్రమైన ఆరోగ్య సమస్య ఉందని తెలిసినప్పుడు నిజంగా షాక్ అయ్యానని రానా పేర్కొన్నారు. సర్జరీ కోసం అమెరికాకు వెళ్లాల్సి వచ్చిందని, కుటుంబాన్ని విడిచి కొన్ని రోజులు ఒంటరిగా గడపడం తన జీవితంలో అదే మొదటిసారి అని వివరించారు. ఆ సమయంలోనే 'నేనెవరు?' అనే ప్రశ్నకు సమాధానం దొరికిందన్నారు. అప్పటి నుంచి జీవితాన్ని కొత్త కోణంలో చూస్తున్నానని రానా తెలిపారు. ఆరోగ్య సమస్య తెలిసిన తర్వాత అప్పటికే అంగీకరించిన కొన్ని ప్రాజెక్టులను వదులుకోవాల్సి వచ్చిందన్నారు. అందులో ఒక రెజ్లర్ కథ కూడా ఉందని వెల్లడించారు. శారీరకంగా వచ్చిన మార్పుల వల్ల ఆ పాత్రలకు తాను సరిపోనని భావించి, తీసుకున్న అడ్వాన్స్‌ను సైతం నిర్మాతలకు తిరిగి ఇచ్చేశానని తెలిపారు. అమెరికా నుంచి భారత్‌కు తిరిగి వస్తుండగా ఓ ఇమిగ్రేషన్ అధికారి తనను గుర్తించి కింగ్ భల్లాల దేవ అని పిలవడంతో 'బాహుబలి' రోజుల్ని మళ్లీ గుర్తుచేసుకున్నానని ఆనందం వ్యక్తం చేశారు.

**'వరుణ్ తేజ్‌లో నన్ను చూసుకున్నా'**

రానా మాట్లాడుతూ.. తన స్నేహితుడు వరుణ్ తేజ్ ఒక రోజు పరామర్శించేందుకు వచ్చాడని, అతను కూడా తన లాగే ఎత్తుగా, ఫిట్‌గా ఉంటాడన్నారు. ఆ రోజు అతడిలో తాను చూసుకున్నానని, తను చేయాల్సిన కొన్ని సినిమాలను వరుణ్‌కు ఇవ్వాలా? అని కూడా అనిపించిందన్నారు. గతంలో తనకు కిడ్నీ సమస్యలు ఉన్నాయని రానా వెల్లడించిన సంగతి తెలిసిందే. కుడి కన్నుకూ శస్త్రచికిత్స జరిగింది. సోలో హీరోగా సినిమా వచ్చి చాలా కాలమైనా, వివిధ ప్రాజెక్టుల్లో కీలక పాత్రలు పోషిస్తూ కెరీర్‌ను ముందుకు తీసుకెళ్తున్నారు. ఇటీవల వెట్టాయాన్ చిత్రంలో రజినీకాంత్‌తో కలిసి నటించారు. అలాగే 'స్పై', 'మిరాయ్', 'కాంత', 'పరాశక్తి' చిత్రాల్లో అతిథి పాత్రల్లో కనిపించారు. నిర్మాతగా కూడా బిజీగా ఉన్నారు. 'హను -మాన్' సీక్వెల్ అయిన జై హనుమాన్‌లో రానా కీలక పాత్రలో నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాల టాక్.







# అండర్ 18... ఐశ్వర్య రాజేశ్ కొత్త సినిమా

ప్రముఖ నటి ఐశ్వర్య రాజేశ్, నటుడు విక్రాంత్ ప్రధాన పాత్రలలో తెరకెక్కుతున్న కొత్త చిత్రానికి 'అండర్ 18' అనే టైటిల్‌ను ఖరారు చేశారు. ఈ సినిమా టైటిల్ లుక్‌ను ప్రముఖ దర్శకుడు వెట్రిమారన్ ఆవిష్కరించడం విశేషం. ఈ చిత్ర దర్శకుడు కార్తీక్ పెరుమాల్‌సామి గతంలో వెట్రిమారన్ దగ్గర అసోసియేట్ డైరెక్టర్‌గా పనిచేశారు.

ఎస్ఆర్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బి. జగదీశ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మద్రాస్‌కారన్' విజయం తర్వాత ఈ సంస్థ నిర్మిస్తున్న చిత్రమిది. 'అండర్ 18' సినిమా వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న ఒక ఎమోషనల్ క్రైమ్ డ్రామా అని చిత్ర యూనిట్ తెలిపింది. నేరం కారణంగా ప్రభావితమైన ఒక కుటుంబం యొక్క భావోద్వేగాలను, క్రైమ్ ప్రపంచంలోని క్రూరమైన కోణాలను ఈ సినిమాలో చూపించనున్నట్లు తెలుస్తోంది. తమిళనాడులోని అంతగా వెలుగులోకి రాని కొన్ని నేరాల నేపథ్యాన్ని దర్శకుడు ఈ కథ కోసం ఎంచుకున్నారని సమాచారం.సామాజిక వాస్తవికత, కుటుంబ భావోద్వేగాల కలబోతగా ఈ చిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఈ చిత్రంలో కిశోర్‌తో పాటు పలువురు ప్రముఖ నటులు కీలక పాత్రలలో కనిపించనున్నారు. త్వరలోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. హోసూర్, చెంగల్పట్టు, చెన్నైలోని వాస్తవ లొకేషన్లలో చిత్రీకరణ జరపనున్నారు.ఈ చిత్రానికి ప్రముఖ సినిమాటోగ్రాఫర్, దర్శకుడు వేల్‌రాజ్ కెమెరామ్యాన్‌గా పనిచేస్తుండగా, సామ్ సి.ఎస్. సంగీతం అందిస్తున్నారు. ఇళంగో కృష్ణన్, కార్తీక్ నేతా పాటలకు సాహిత్యం అందిస్తున్నారు.

# రాకింగ్ స్టార్ యష్ 'టాక్సిక్' టీజర్ వచ్చేస్తోంది..

కన్నడ రాకింగ్ స్టార్ యష్ నటించిన క్రేజీ పాన్ ఇండియా మూవీ టాక్సిక్. ఈ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఇటీవల విడుదల ఈ మూవీ గ్లింప్స్ సెన్సేషన్ సృష్టించింది. దీంతో ఈ మూవీపై సినీ ప్రేక్షకుల్లో ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో మూవీ మేకర్స్ నుంచి మరో ఆప్డేట్ వచ్చింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో భాగంగా టీజర్ ను విడుదలలో చేయబోతున్నారు. రేపు(ఫిబ్రవరి 20) ఉదయం 9.35 గంటలకు టాక్సిక్ టీజర్ విడుదల చేయనున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా పోస్టర్ ను వదిలారు. ఈ సినిమాలో లేడీ సూపర్ స్టార్ నయన తార, బాలీవుడ్ హాట్ బ్యూటీ కియారా అద్వానీ, కన్నడ హీరోయిన్ రుక్మిణి వసంత్ తోపాటు మరో బాలీవుడ్ నటి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే వీరికి సంబంధించిన పోస్టర్స్ విడుదల చేయగా సినిమాపై హైప్ ను క్రియేట్ చేశాయి. కాగా, మార్చి 19న ప్రపంచ వ్యాప్తంగా ఈ మూవీ థియేటర్లలో పెద్ద ఎత్తున విడుదల కానుంది.



# ఆ డైరెక్టర్‌తోనే హీరోగా ఎంట్రీ ఇవ్వాలి.. కానీ: దేవిశ్రీ ప్రసాద్

ప్రముఖ సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ హీరోగా త్వరలో వెండితెరకు పరిచయం కానున్నారనే విషయం తెలిసిందే. 'ఎల్లమ్మ' అనే సినిమాతో ఆయన హీరోగా ఎంట్రీ ఇవ్వనున్నారు. అయితే దేవిశ్రీ ప్రసాద్ ఈ సినిమా కంటే ముందే మరో డైరెక్టర్‌తో సినిమా చేయాల్సి ఉంది.. కానీ, అది జరగలేదట. ఆ డైరెక్టర్ మరెవరో కాదు.. సుకుమార్. సుకుమార్, దేవిశ్రీల మధ్య ఉన్న అనుబంధం గురించి అందరికీ తెలిసిందే. సుకుమార్ ప్రతీ సినిమాకి డిఎస్‌పినే సంగీత దర్శకుడు. ఈ నేపథ్యంలో దేవిని హీరోగా పరిచయం చేయాలని సుకుమార్ భావించారట. కానీ, అదే సమయానికి దేవి తండ్రి చనిపోవడంతో ఆ ప్రాజెక్టు ముందుకు సాగలేదని దేవిశ్రీ ఓ ఇంటర్వ్యూలో చెప్పారు.ఇప్పుడు 'బలగం' సినిమాతో సూపర్ డైరెక్టర్‌గా గుర్తింపు తెచ్చుకున్న వేణు యెల్దండి డైరెక్షన్‌లో దేవిశ్రీ ప్రసాద్ హీరోగా పరిచయం కానున్నారు. కొద్ది రోజుల క్రితమే విడుదలైన ఈ సినిమా గ్లింప్స్‌కి మంచి రెస్పాన్స్ వచ్చింది. దైవిక అంశాలతో ముడిపడిన ఈ గ్రామీణ నేపథ్య చిత్రంలో దేవిశ్రీ ఓ డప్పు కళాకారుడిగా కనిపించనున్నారు. అయితే నటన విషయంలో తనను దర్శకులు త్రివిక్రమ్, హరీశ్ శంకర్, నిర్మాత దిల్ రాజు తదితరులు ప్రోత్సాహించారని దేవి శ్రీ వెల్లడించారు.



Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District -500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State. Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613